ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 21, ఫిబ్రవరి 2023 16 పేజీలు



## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పడే మహిళా సాధికారత సాధ్యం

**మంత్రి పువ్వాడ**

**శిక్షణ పొందిన 50మందికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ**

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః
మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమౌతుందని

2లో...

# రియల్టర్ల చేతుల్లో ప్రభుత్వ భూములు





2 లో..

- దర్జాగా అమ్ముకుంటున్నా పట్టించుకోని అధికారులు
- సర్వే నంబర్ 444, 817లో భూములకు రక్షణ కరువు
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా తీరుమారని వైనం
- క్షణాల్లోనే ఇంటి నంబర్లు, రిజిస్ట్రేషన్లు

పాల్వంచ - ప్రభాతవార్త:
అదంతా ప్రభుత్వ భూములే... గతంలో అధికారులు సర్వేలు చేసి హద్దులు కూడా కేటాయించారు. చుట్టూ సిమెంట్ పోల్స్ వేసి మరీ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ భూమిలో ఎలాంటి కట్టడాలు, నిర్మాణాలు చేయవద్దని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డులు కూడా రాయించి పెట్టారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు ఏదో నామమాత్రంగా కంచెను ఏర్పాటు చేసి ఒక దాని ఊసే వదిలేశారు. ఆ భూమి అసలు ప్రస్తుతం ఎలా ఉందో కూడా అధికారులకు చూసే తీరిక లేదనే చెప్పాలి మరి. ఎందుకంటే దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా, ఎంతో విలువైన భూములు కాగితాలకే పరిమితమవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రియల్టర్లు దర్జాగా వాటిని ఆక్రమించుకొని ఆ పెన్సింగ్‌ను తొలగించి హెచ్చరిక బోర్డులు లేకుండా చేసినా కూడా ఎవరూ ఏమనడం లేదు. దీంతో రియల్టర్లు విచ్చలవిడిగా కబ్జాలకు



2 లో..

**ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపునకు..**

# ఆదేశాలు

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఒకవైపు అప్రకటిత విద్యుత్ కోతలు.. మరోవైపు భూగర్భజలాల అడుగంటి పోతున్న తరుణంలో విద్యుత్ శాఖ నుంచి ఆటోమేటిక స్టార్టర్లను తొలగించాలంటూ క్షేత్రస్థాయిలోని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే వేళాపాళ లేకుండా జరుగుతున్న విద్యుత్ కోతలతో వ్యవసాయ బావుల వద్ద జాగారాలు ఉండి పంట పొలాలను కాపాడుకుంటున్న కర్షకులపై మరో పిడుగుపాటు లాగా ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో పెట్టిన నారు మళ్లు చిరు పొట్ట దశలోనే బీటలు వారి ఎండి పోతున్నాయి. ఈ పరిస్థితిని గట్టెక్కించుకోవడానికి కోసం రైతులు పంటలకు వరుస తళ్లు పెడుతూ కాపాడుకుంటున్నారు.

- రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ అధికారులు
- ప్రత్యేక్ష ఆందోళనకు సిద్ధమవుతున్న అన్నదాతలు
- నీళ్లు లేక నోళ్లు తెరుస్తున్న పచ్చని పంటలు

ఛత్తీస్‌గఢ్‌లో..

# దారుణం

- పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు -ఇద్దరు జవాన్లు మృతి
- మరొక వ్యక్తిని దహనం చేసిన మావోయిస్టులు
- ద్విచక్ర వాహనం దగ్ధం



చర్ల ప్రభాతవార్త:
ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులు ప్రభావిత జిల్లాలలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. నిత్యం ఏదో ఒక చోట అలజడులు చోటుచేసుకుంటున్నాయి. మావోయిస్టుల కట్టడి కోసం కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలు నిత్యం కూబింగ్ ఆపరేషన్ చేపడుతున్నాయి. అందులో భాగంగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కొన్ని ఘటనల్లో పోలీసులు పైచేయి సాధిస్తుండగా మావోలు సైతం పోలీసు బలగాలపై మెరుపుదాడులు



2లో...



16లో..

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ విపి గౌతమ్**

2లో...

ఖమ్మం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః
ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను సోమవారం ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో

# ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపునకు ఆదేశాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాలో విద్యుత్ కనెక్షన్లను వ్యవసాయ రైతాంగానికి రైతులు ఉపయోగించుకుంటున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై ఓవర్‌లోడ్‌పై తరచు ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతుండడంతో రోజుల తరబడి రిపేర్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ సమస్యను అధిగమించడానికి స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాటుపడుతున్నారు. దీనికి తోడు వాస్తవంగా అనేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు ఏబీ స్విచ్చులు లేక నేరుగా విద్యుత్ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇటువంటి సందర్భంలో వ్యవసాయ పంప్ సెట్ల వద్దగాని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గాని విద్యుత్ సరఫరాలలో ఎటువంటి సాంకేతిక అంతరాయం ఏర్పడ్డ నేరుగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల్లో ఎల్‌సీ తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఫలితంగా సబ్ స్టేషన్ నుంచి వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా మరమ్మతులు పనులు చేసే వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో పంట పొలాలు పట్టిన మడే తిరిగి పడుతుండడంతో పచ్చని పంట పొలాలు సాగునీరు లేక నోరు తెరిచి బీటలు వారి ఎండిపోతున్నాయి. ఇటువంటి సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాల్సిన విద్యుత్ ఉన్నతాధికారులు మరో షాకింగ్ ఆదేశాలను జారీ చేస్తూ ఏకంగా వ్యవసాయ పంప్ సెట్లకు బిగించుకున్న ఆటోమేటిక్ స్టార్టలను తక్షణమే తొలగించాలంటూ క్షేత్రస్థాయిలోని అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక విద్యుత్ శాఖ అధికా రులు గ్రామాల వారిగా బృందాలుగా విడిపోయి ఆటోమేటిక్ స్టార్టలను తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ కోతలతో అన్న దాతలు రైతన్న రోజంతా వ్యవసాయం పంపుసెట్ల వద్ద కంటిమీద కునుకు పాటు లేకుండా జాగారాలు ఉండి పంట పొలాలకు సాగునీరు పెట్టుకోక తప్పని ఆయోమయ పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతా ధికారులు మరో మారు పునర్ ఆలోచన చేసి అప్రకటిత విద్యుత్ కోతలను తొలగించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోకుండా, ఆటోమేటిక్ స్టార్టల తొలగింపుకు స్థానిక అధికారులు ముందడుగు వేస్తే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకోక తప్పదు.

వ్యవసాయ రైతందానికి అప్రకటిత కోతల ను తొలగించకుండా ఆటోమేటిక్ స్టాటర్‌లను తొలగించడానికి స్థానిక అధి కారులు ముందుకు వస్తే ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు రైతు సంఘాల నాయకులు, అఖిల పక్షాల నేతలు పార్టీల తారతమ్యం లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు.

# రియల్టర్ల చేతుల్లో విలువైన ప్రభుత్వ భూములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు నూతనంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం పాల్వంచలో ఏర్పడటంతో భూముల రేట్లు అధికంగా పెరగడంతో గతంలో ప్రభుత్వ భూములను రెవెన్యూ వారు 444, 817 సర్వే నంబర్లలో కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను కాపాడాలనే ఉద్దేశంతో నూతనంగా ఏర్పడ్డ కలెక్టరేట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న 444 సర్వే నంబర్‌లో కొంత భూమికి సిమెంట్ పోల్స్‌తో పెంచింగ్ వేసి ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులు ఏర్పాటు చేశారు. పాల్వంచ కుంటినాగులగూడెం సమీపంలో 817 సర్వే నంబర్‌లో కూడా ప్రభుత్వ భూమికి చుట్టు పెన్సింగ్ బోర్డులు పెట్టారు. కానీ ఈ రెండు చోట్ల ప్రభుత్వ భూమిలో వేసిన బోర్డులు తొలగించి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్నా స్థానిక అధికారులు పట్టించుకోక వారికి పూర్తిగా సహకరిస్తున్నారు. ఈ భూములు కోట్ల రూపాయల విలువ ఉండటంతో అధికార పార్టీ అండదండలతో స్థానిక అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అప్పజెప్పి అమాయకులకు ఈ భూములు అమ్ముకుంటున్నారు. రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే ఆగమేఘాల మీద ఎటువంటి పత్రాలు లేకుండానే మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్లు ఇవ్వడం, వెనువెంటనే ఆ ఇంటి నంబర్‌పై రిజిస్ట్రేషన్ కావడం అంతా క్షణాల్లోనే అయిపోతుంది. పాల్వంచలో ప్రభుత్వ భూములు కేవలం కాగితాల్లోనే ఉన్నాయి తప్ప ఫిజికల్‌గా లేవు. వీటన్నింటికీ కారణం స్థానిక అధికారులే కారణం ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులే కబ్జా కోరులకు సహాయం చేస్తుండటంతో కోట్ల రూపాయల విలువైన భూములు ఎటువంటి భయం లేకుండా అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్న వారిపై , వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**- క్షణాల్లోనే ఇంటి నంబర్లు, రిజిస్ట్రేషన్లు**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 444, 817 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అసలు అవి కబ్జా భూములని తెలిసినా, ప్రభుత్వ సర్వే నంబర్లలోని భూములని రికార్డులు చెప్తున్నా అధికారులు మాత్రం వెంటనే ఇంటి నంబర్లు, రిజిస్ట్రేషన్లు కూడా చేయిస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు వెనకుండి ఇదంతా చేయిస్తున్నారా లేదా ఇంటి నంబర్ల కోసం ధరఖాస్తులు చేసుకుంటే ఎలాంటి పత్రాలు లేకుండానే, ఎలాంటి విచారణ చేయకుండానే ఎలా నంబర్లు ఇస్తారంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూములు ఇలా రియల్టర్ల చేతిలో కబ్జాలకు గురవుతున్నా అధికారులు ముడుపులు తీసుకొని నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం వెనుక ఆంతర్యమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులు కూడా పీకేసి మరి దర్జాగా భూముల క్రయవిక్రయాలు చేస్తున్నారంటూ పలువురు చెప్తున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పుడెందుకు కనిపించడం లేదంటూ ఆరోపిస్తున్నారు.

**- కలెక్టర్ సార్... ఈ భూములకు రక్షణ కల్పించండి...**

పాల్వంచకు అతి చేరువలో నూతన కలెక్టరేట్ ఐడీవోసీ ఏర్పాటు కావడంతో ఇక పాల్వంచలోని భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మూడు పువ్వులు ఆరు కాయలుగా, అసలు ఎలాంటి నష్టం లేని వ్యాపారం ఏదైనా ఉందంటే అది రియల్ ఎస్టేట్‌వ్యాపారం అని తెలుసుకున్న కొందరు కబ్జాదారులు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసుకొని అమ్మేసుకుంటున్నారు. ఈ భూములను అధికారులు గతంలో సర్వేలు చేసి చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేసినా కానీ రక్షణ లేకుండా పోతోందని, అసలు అధికారులు ఒకసారి సర్వే చేసిన తరువాత ఆ భూముల గురించి పట్టించుకోకపోవడమే కారణమా లేదా అధికారులే దగ్గరుండి ఆ భూమిని అమ్మిస్తున్నారా అంటూ పలు రకాల ప్రశ్నలు సంధిస్తున్నారు. కలెక్టర్ సార్... మీరు తప్పకుండా పాల్వంచలోజరిగే ఈ గోల్‌మాల్‌ని అరికట్టాలని, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు కారకులైన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే వారిపై చర్యలు తీసుకోవాలంటూ పాల్వంచ ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయంపై పాల్వంచ తహసీల్దార్‌ను వివరణ కోరగా... తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి హెచ్చరిక బోర్డులు ఉన్నాయా లేదా అని పరిశీలిస్తాం. ఎవరైనా ఆక్రమిస్తే విచారణ జరిపిన తరువాత ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలకై ఆదేశించారు. మంగాపురం గ్రామంకు చెందిన గుగులోత్ బేఖరే తన భర్త మరణించారని, తన కుమారుడు తనను చూడటం లేదని తన ఎకరం భూమిని తన పేరున మార్పు చేసి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. రఘునాథపాలెంకు చెందిన గాజుల వెంకటేశ్వర్లు, తనకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. మధిర మండలం అంబారుపేటకు చెందిన రేపాకుల శ్రీలక్ష్మీ తన భర్త విష్ణుకుమార్ పేరున నెలకొండపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 1173, 1171లో ప్లాట్ నెం. 47, విస్తీర్ణం 193.33చదరపు గజములు కొనుగోలు చేయడం జరిగిందని, తేది 15.9.2019న మరణించినారని తమ అత్త, మామలు కలిసి తనకు తెలియకుండా ఖమ్మం నివాసి అయిన ఈదు ప్రసాదుకు రిజిష్టరు చేశారు. అట్టి రిజిస్ట్రేషన్‌ను రద్దు పరచి తను తన కుమారుడు రేపాకుల విష్వంత్‌రాజ్ పేరున మార్పు చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యకై జిల్లా రిజిస్ట్రర్‌ను కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లిట మండలం అయ్యగారిపేటకు చెందిన బోయపాటి లలితకుమారి ధరణిపోర్టల్‌లో మిస్సింగ్ సర్వే నెం. 123/ఉ/అ/1, ధరఖాస్తు చేయడం జరిగిందని అట్టి సమస్యను పరిష్కరించాలని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన మోదుగు దానియేలు మాటూరు గ్రామ రెవిన్యూలో సర్వే నెం. 955లో గల ఎకరం 20కుంటల భూమిని 20సంవత్సరాల నుంచి సాగు చేసుకోవడం జరిగిందని, అట్టి భూమి తన స్వాధీనంలో సాగులో ఉందని, అట్టి భూమిని తన పేరున నమోదు చేయాలని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యలకై మధిర తహశీల్దార్‌ను ఆదేశించారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన గుర్రం వెంకటరామయ్య తన తండ్రి గుర్రం భాస్కరయ్య, వారి అన్న గుర్రం రామయ్య, తమ్ముడు గుర్రం నర్సయ్య, ముగ్గురి పేరుమీద ఖమ్మం అర్బన్ రెవిన్యూ మల్లేమడుగు రెవిన్యూ గ్రామం 413/అ1 సర్వే నెంబరులో 8ఎకరాల 4కుంటల భూమి జాయింట్ పట్టాగా కలదని, ప్రస్తుతం రికార్డుల్లో గుర్రం నర్సయ్య ఒక్కరి పేరున నమోదు కావడం జరిగిందని, అట్టి సమస్యను పరిష్కరించి అట్టి 8ఎకరముల 4కుంటల భూమిని ముగ్గురికి సమభాగములుగా నమోదు చేయాలని సమర్పించిన ధరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై అర్బన్ తహశీల్దార్‌ను ఆదేశించారు. కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంకు చెందిన తడికమళ్ళ నాగేశ్వరరావు, స్వాతి దంపతులకు ఇద్దరు అంధవైకల్యం కలిగిన పిల్లలకు దివ్యాంగుల పించను, దళితబంధు పథకం మంజూరు చేయాలని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి శిరీష, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు గ్రీవెన్స్‌డేలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం సుగ్గలవారి తోట నందు మహిళలకు జన శిక్షన్ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో తరుపున ఉచితంగా శిక్షణ ఇచ్చి 41మంది మహిళలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్, శ్రీ మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన కుట్టు మిషన్‌లను మంత్రి పువ్వాడ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్వయం ఉపాధి టైలరింగ్‌లో శిక్షణ పొందిన కుట్టు మిషన్, ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.... ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే ముందు వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉండేందుకు టైలరింగ్ మంచి ఉపాధి అని అన్నారు. కేవలం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడం కాకుండా వారి కలను రసాకారం చేసేందుకు ముందుకొచ్చి కట్టు మిషన్లను ఇచ్చేందుకు ముందుకొచ్చిన ఎన్ఆర్ఐ ఫౌండేషన్, మిత్ర ఫౌండేషన్‌లను మంత్రి పువ్వాడ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ మందడపు లక్ష్మీ, మాక్బూల్, ప్రవీణ, నాగేశ్వరరావు, పునుకొల్లు రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దారుణం

**(మొదటి పేజీ తరువాయి..)**

చేస్తున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు రెచ్చిపోయారు. రాజ్‌నంద్‌గామ్ జిల్లా బోర్తాలాబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర బోర్డర్ చెక్ పోస్టు సమీపంలో సోమవారం ఉదయం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇరువురు పోలీసులు మృతి చెందారు. మరో గ్రామస్తుడిని మావోయిస్టులు నిప్పంటించి దహనం చేసినట్లు తెలుస్తుంది. అక్కడే ఉన్న ద్విచక్ర వాహనాన్ని సైతం తగలబెట్టారు. మావోయిస్టులు జరిపిన దాడిలో లలిత్ యాదవ్(కానిస్టేబుల్), రాజేష్‌సింగ్(హెడ్ కానిస్టేబుల్) మృత్యువాత పడ్డారు. మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని చెక్ పోస్టు వద్ద పహారా కాస్తున్న భద్రతా సిబ్బందిపై మెరుపుదాడి చేసినట్లు తెలుస్తుంది. పోలీసులపై కాల్పులకు పాల్పడిన దాంట్లో దేవ్‌చంద్ ఆలియాస్ చంద్(దర్రేకస లోకల్ ఆర్గనైజింగ్ స్క్వాడ్) కమాండ్ ఆధ్వర్యంలో పదకొండు మంది మావోయిస్టులతో పాటు నలుగురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు అడవిని జల్లెడ పడుతున్నట్లు సమాచారం. కగా ఓ సాధరణ వ్యక్తిని మావోయిస్టులు దహణం చెయడం పట్ల అక్కడి ప్రజలు ఆందోళన చెందటంతో పాటు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు.

# మన ఊరు - మన బడి పనులు సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః**



మన ఊరు - మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను సోమవారం ఆదేశించారు. ఈ సందర్భంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు - మన బడి కార్యక్రమ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మన ఊరు - మన బడి కార్యక్రమం క్రింద జిల్లాలో 426 పాఠశాలలను మొదటి విడతలో ఎంపిక చేసి మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 15శాతం పాఠశాలల పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేసుకొని, ప్రారంభించుకున్నట్లు ఆయన అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, పనులు దగ్గరుండి పూర్తి చేయించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. పనులు పూర్తి అయిన వరకు ఎంబి రికార్డులు నమోదు చేసి, ఎఫ్టీవోలు జనరేట్ చేయాలన్నారు. పనుల పూర్తిలో 29శాతం నమోదులు చేసినట్లు ఆయన తెలిపారు. రికార్డు నమోదు చేయకపోవడం ఎఫ్టీవోలు జనరేట్ చేయకపోవడంతో చెల్లింపులు ఆలస్యం అవుతున్నట్లు ఆయన అన్నారు. మంజూరు అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. పనులు ఈ విద్యా సంవత్సరం లోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వివి అప్పారావు, జిల్లా విద్యాధికారి ఈ సోమశేఖరశర్మ, డీఆర్డీవో విద్యాచందన, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఇఇలు, డీఇలు, ఏఇలు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరేన్ జిమ్‌ను సందర్శించిన ఎంపి రవిచంద్ర





***కార్పొరేషన్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20***

స్థానిక మమత రోడ్డులో సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన నరేన్ జిమ్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సోమవారం సందర్శించారు. యువకుల దేహదారుఢ్యం కోసం జిమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆరోగ్యం కోసం యువకులు ప్రత్యేకంగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు. రవిచంద్ర వెంట కార్పోరేటర్ కూరాకుల వలరాజు, పూర్ణచందర్‌రావు, ఇస్మాయిల్, పోతుల వెంకటేశ్వర్లు, నర్సింగ్ రంగారావు, నాన్న బాల హరీష్‌రావు ఉన్నారు.

# వైరా మున్సిపాల్ చైర్మన్‌పై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానాన్ని అందజేసిన కౌన్సిలర్లు

***వైరా, ఫిబ్రవరి20,ప్రభాతవార్త:***

వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌పై అవిశ్వాస తీర్మానాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 16 మంది మున్సిపాల్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన కాపీని అందజేశారు. గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ పార్టీని వీడి వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పొంగులేటి వైపు చేరారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి పదవుల్లో ఉన్నవారు బిఆర్ఎస్‌ను వీడిన తర్వాత తన పదవులకు రాజీనామా చేయాలని బిఆర్ఎస్ నాయకులు పలుసార్లు మీడియాపరంగా తెలిపినప్పటికీ పదవికి రాజీనామా చేయకపోవడంతో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములునాయక్‌తో కలిసి 13 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు, ఇద్దరు కాంగ్రేస్ కౌన్సిలర్లు, సిపిఎం పార్టీ నుంచి బయటికి వచ్చిన మరో కౌన్సిలర్‌తో కలిపి మొత్తం 16మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన కాపీని



కలెక్టర్‌కు అందజేశారు.

# కేంద్రం పై సంయుక్త పోరుకు సిద్ధం కావాలి

### -ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలి...-రైతు సంఘం రాష్ట్రష ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు

***చింతకాని, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :***

రైతులు కార్మిక రంగం పై వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సంయుక్తంగా పోరు నిర్వహించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలో రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు మండల కమిటీ సమావేశంలో నున్నా మాట్లాడుతూ.... ప్రపంచీకరణ విధానాల అమలుతో రైతులకు కనీస మద్దతు ధర దొరకడం లేదని, ఉపాధి హామీ, ఆహార భద్రత, కనీస వేతనాలు లేకుండా పోతున్నాయని వివరించారు. మోడీ చెప్పే అచ్చేదిన్ రైతుకలు, వ్యవసాయ కార్మికులకు కాదని అన్నారు. ప్రధాని మోడీ రైతుల పోరాటాన్ని పంజాబ్‌లో ఒక ప్రాంతానికి చెందినదని తక్కువ చేసి మాట్లాడారని కానీ దేశవ్యాప్తంగా విస్తరించి మోడీ నోరు మూయించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా



జరిగిన ఈ ఉద్యమంలో వ్యవసాయ కార్మికులు కూడా కలిసి రావడం వల్లే ఉద్యమం తీవ్రమై కేంద్రం దిగిరావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మతోన్మాదులు, కార్పొరేటర్లకు వ్యతిరేకంగా ఉద్యమానికి ఇది సరైన సమయమని వివరించారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి దాదాపు రూ. 30వేల కోట్లు (45శాతం) తగ్గించారని విమర్శించారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు అన్యాయం జరిగిందని అన్నారు. తీవ్ర స్థాయిలో కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీలైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీఐటీయు జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వత్సవాయి జానకిరాములు, సీఐటీయు మండల కన్వీనర్ గడ్డం రమణ,రైతు సంఘం రవి, నన్నక క్ర్ణమూర్తి, బల్లి వీరయ్య, రాచబంటి రాము, కాటబత్తిని వీరబాబు, లింగం కోటేశ్వరరావు, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

# త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు మంజూరు చేస్తాం





***చింతకాని, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :***

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బీఆర్ఎస్ మహాసభలలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం చింతకాని మండలంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్నటువంటి అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇండ్ల స్దలాలు మంజూరు చేస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, నేత మల్లు భట్టి విక్రమార్కలు సోమవారం హామీ ఇచ్చారు. చింతకాని ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కకు జడ్పీ చైర్ పర్సన్ లింగాల కమల్ రాజులకు వినతిపత్రం అందజేశారు. దీంతోవారు స్పందించి ప్రతి ఒక్కరికి ఇండ్ల స్దలాలు వచ్చేలా చూస్తామని, దానికి సంబంధించిన స్దలాన్ని సంబంధిత తహాశీల్దార్‌కి ఆదేశాలు జారీ చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగ రాంబాబు, గార్లపాటి రమేష్, పెరిక నాగేశ్వరరావు, అలవాల వెంకటనర్సయ్య, చిట్టూరి నరేష్, చేబ్రోలు ఇంద్రసేన, కాశిపోయిన రామారావు, దేవరకొండ ప్రవీణ్, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# 23 నుండి 29వరకు గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

***కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:***

పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 29వ,తేదీ వరకు కామేపల్లి మండల పరిధిలోని గ్రామాలలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ గోపిక్రిష్ణ సోమవారం తెలిపారు.గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం విజయవంతంకు తాము చేస్తున్న కృషికి గొర్రెలు, మేకల పెంపకందారుల తోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దిష్టిబొమ్మ దహనం



***కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాసురోడ్డులో వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో,ధర్నా నిర్వహించారు.పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలను పోలీసులు అక్రమంగాఅరెస్ట్ చేయడం,ఎమ్మెల్యే శంకర్‌నాయక్ షర్మిల పై అనుచిత వ్యాఖ్యాలు చేయడాన్ని నిరశిస్తూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోత్ సుజాత మంగీలాల్ పిలుపు మేరకు రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.సిఎం కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన వైఎస్ షర్మిల, బానోత్ సుజాతమంగీలాల్‌నాయక్ పాదయాత్రకు భంగం కలిగిస్తూ అమానుష్యంగా వ్యవహరించడం బిఆర్ఎస్ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రెడబోతు సత్తిరెడ్డి,నాయకులు గుండ్ల రమేష్,డి.శ్రీను,సిహెచ్ శ్రీను,పి.కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు

***కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:***





కామేపల్లి షిర్డిసాయిబాబా మందిరం 25వ,వార్షికోత్సవ వేడుకలను సోమవారం కన్నులపండువగా నిర వ్రహించారు.ఆలయ కమిటి చైర్మన్ యర్రా నాగార్జున్-లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో భక్తులు,గ్రామస్తులు రోజంతా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.సాయినామంతో బాబా మందిరం మారుమోగి పోయింది. వందలాది మంది పేదలకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు.గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకలను రెట్టింపుదశలో నిర్వహంచారు.ఘనంగా నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకలలో అర్చకులు తాళ్లూరి జనార్దన్,మొండ్రు పుల్లయ్య, ఆరుద్ర బ్రహ్మం,నాగుబండి హనుమంతరావు,ఏపూరి మహేంద్ర కుమార్,ఎర్రా తిరుపతిరావు,బండారు వీరరాఘవులు,తేరాల వెంకటేశ్వర్లు, తేరాల నారాయణరావు,డాక్టర్ చందన,ఎఎన్ఎం ఎస్ .రమాదేవి,ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు,కోటగిరి రాము, లాలు,నందా పాల్గొన్నారు.




## సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట పనులు అడ్డగింత

**-నష్టపరిహారం చెల్లించిన తరువాతే పనులు ప్రారంభించాలి**

**-స్థానికులు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సీతానగరం రెవెన్యూ గ్రామపరిధిలో సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు కరకట్ట నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇట్టి కరకట్ట నిర్మాణ ప్రదేశంలో ఆదివాసీ రైతులు భూములు కోల్పోతున్నారంటూ పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, పలువురు ఆదివాసీ నాయకులు కరకట్ట పనులను నిలుపుదల చేశారు. కరకట్ట నిర్మాణ పనులు చేస్తున్న ప్రొక్కిలేన్‌ల ముందు నిలబడి పనులను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నష్టపోతున్న ఆదివాసీ రైతాంగానికి నష్టపరిహారం చెల్లించకుండా సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట పనులను ఇష్టారీతంగా చేస్తున్నారని స్థానిక రెవెన్యూ అధికారులకు ఈ విషయమై ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని రెవెన్యూ అదికారులు కరకట్ట నిర్మాణ పనుల వద్ద నష్టపోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా పనులు కొనసాగిస్తే చూస్తూ ఊరుకోమని పనులను నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఉపసర్పంచ్ ఖాదర్‌బాబు, ఆదివాసీ నాయకులు వాగే రాజేశ్వరి, కోరం మురళి, వెంకటేష్, మల్లేష్, నాగమణి, పొడియం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని పూరిళ్ళు దగ్ధం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దబ్బనూతుల కొత్తూరు గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబవించి పూరిళ్ళు దగ్ధమైంది. దబ్బనూతుల కొత్తూరు గ్రామానికి చెందిన కుర్సం కృష్ణమూర్తి అనే ఆదివాసీ రైతుకు చెందిన పూరిళ్ళు విద్యుత్ షార్‌సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంతో సంబవించడంతో భారీ మంటలు చెలరేగి ఇంటికి నిప్పు అంటుకోవడంతో పూరిళ్ళు పూర్తిగా దగ్ధమైంది. చుట్టూ పక్కల ప్రజలు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదు. అగ్నిప్రమాద సంఘటన విషయమై భద్రాచలం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేయడంలో చుట్టూ పక్కల ప్రాంతాలకు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపులోకి వచ్చాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న దస్తులు, వంట సామాగ్రి, ధాన్యం, పత్తి కాలి బూడిద అయ్యాయి.

# కాటికెల్లేదాక కష్టాలేనా ... కడుపు నింపుకోవడానికి కన్నీళ్ళేనా ..?

**-బ్రతికుండగానే వృద్ధురాలిని రికార్డులలో చంపేసిన మణుగూరు మండల అధికారులు**

**-నాలుగు నెలలుగా పెన్షన్ రాక మనోవేదనకు గురవుతున్న వృద్ధురాలు కమలమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కట్టుకున్న భర్త మృతిచెందగా .. తన పిల్లలు చిన్న తనంలోనే అనారోగ్యానికి గురై అందని లోకానికి వెళ్ళిపోగా తాను ఒక్కతే .. రెక్కల కష్టంతో జీవిస్తూ ఉన్న ఒక వృద్ధురాలికి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు వృద్ధాప్య పెన్షన్ గే ఆధారంగా బ్రతుకుతున్న ఆ వృద్ధురాలికి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారి వచ్చే పెన్షన్ రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ వృద్ధురాలు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ళబుచ్చుతుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శెట్టి కమలమ్మ అనే వృద్ధురాలుదుమ్ముగూడెం మండలంలోని వర్కాషాపు గ్రామంలో నివాసం ఉంటుంది. భర్త రాములు గత 10 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా కన్న పిల్లలు ముగ్గురు చిన్నతనంలోనే కాలం చెందారు. పిల్లలు చనిపోయిన నాటి నుండి పొట్ట కూటికి అని భార్యభర్తలు మణుగూరు పట్టణానికి వెళ్ళి కూలీ నాలీ చేసుకుంటూ కొన్ని సంవత్సరాలు అక్కడే నివాసం ఉంటూ జీవించారు. కమలమ్మకు వృద్ధాప్య పెన్షన్ కూడా మణుగూరు మండలంలోనే అవ్వగా అక్కడే పెన్షన్ డబ్బులు తీసుకుంటూ జీవిస్తుంది. భర్త చనిపోయిన తరువాత తన తల్లిదండ్రుల గ్రామమైన దుమ్ముగూడెం మండలం వర్కాషాపు గ్రామానికి వచ్చేసింది. పెన్షన్ తీసుకొనుటకు మణుగూరు వెళ్ళి పెన్షన్ డబ్బులు తీసుకుని ఈ వర్కాషాపు గ్రామంలోనే నివసిస్తుంది. గత నాలుగు సంవత్సరం గోదావరి వరదలు రావడంతో పెన్షన్ డబ్బులు తీసుకొనుటకు మణుగూరు వెళ్ళకపోవడంతో మణుగూరు మండల అధికారులు సెట్టి కమలమ్మ మృతి చెందినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. దీంతో కమలమ్మకు పెన్షన్ ఆగిపోయింది. పెన్షన్ డబ్బులు రావట్లేదని కన్నీరు మున్నీరు చెందుతూ తన బంధువుల సహాయంతో ఇటీవల జిల్లా కలెక్టర్ వద్దకు గ్రీవెన్స్‌డే లో తన సమస్యను వెలుబుచ్చింది. దీంతో కార్యాలయం నుండి కమలమ్మ పెన్షన్ విషయమై మణుగూరు అదికారులకు ఆదేశాలు వెళ్ళగా ఇప్పటికే వరకు ఆమె పెన్షన్ అతీ గతీ లేకుండా పోయింది.



ప్రస్తుతం దుమ్ముగూడెం మండలంలో నివాసం ఉంటున్న దుమ్ముగూడెం మండలానికే నీకు పెన్షన్ వస్తుందంటూ మణుగూరు మండల అధికారులు చేతులు దులుపుకున్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న కమలమ్మ 75 సంవత్సరాల వయస్సు ఉన్న కమలమ్మ పూట గడవడానికి ఇబ్బందులు పడుతుంది. తన కుటుంబ సభ్యులందరూ చనిపోవడంతో వంటరిగానే ఉంటూ కూలీ గుడిసెలోనే నివాసం ఉంటుంది. కమలమ్మ దయనీయ పరిస్థితిని చూసి చుట్టు పక్కల ప్రజలు జాలి చూపించడమే తప్ప సహాయం చేసే వారెవ్వరూ లేకపోవడంతో కన్నీరు మున్నీరు అవుతుంది.

**-కమలమ్మ పెన్షన్ విషయమై దుమ్ముగూడెం మండల అదికారుల దృష్టికి**

కమ్మలమ్మకు పెన్షన్ రాకపోవడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె సంప్రదించగా మణుగూరు మండల అధికారులు నీ పెన్షన్‌ను నిలుపు దల చేశారని బదులు చెప్పారు. పెన్షన్‌ను పునఃరుద్ధరించేందుకు మణుగూరు అధికారులతో మాట్లాడతానని దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి ఆమెకు హామీ ఇచ్చారు. తన పెన్షన్‌ను పునఃరుద్ధరించి ఈ దయనీయ స్థితిలో ఆమెను ఆదుకోవాల్సిందిగా అధికారులను వేడుకొంటుంది.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

వాతావరణం మార్పు వల్ల ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి యొక్క మానసిక స్థితి గతులను గమనిస్తూ ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి, ఇన్చార్జి ఆర్‌సిఓ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి అధికారిక పనులపై వెళ్లినందున డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, పరిపాలన అధికారి భీముతో కలిసి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందేవిధంగా



అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. గిరిజన దర్బార్‌లో ఎక్కువ శాతం అర్జీలు వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు కొరకు, భూ సమస్యలు, ట్రైకార్ ద్వారా, సీఎం గిరి వికాసం కింద లభించే సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి రుణాలు అందించుట కొరకు, కిరాణా షాపు, ఫ్యాన్సీ స్టోర్, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజన వితంతు మహిళల ఫించను కొరకు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి పొందడానికి, శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు ఆర్థిక స్తోమత సరిగా లేక వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, అలాగే గిరిజన గ్రామాలలో స్వశక్తి ద్వారా జీవనోపాధి పెంపొందించు కొని పదిమందికి ఉపాధి చూపించడానికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ సురేష్‌బాబు, డిటిఆర్‌ఓఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, మేనేజర్ ఆదినారాయణ, డిఎస్‌ఓ ప్రభాకర్‌రావు, హెచ్‌ఇఓ దుర్గయ్య, జేడీఎం హరికృష్ణ, ఐటిడిఏలోని వివిధ విభాగాలకు చెందిన ప్రమీల భాయ్, నాగభూషణం, వెంకటేశ్వర్లు, రాందాస్, బాలమల్లు, చలపతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక పద్ధతిలో పురుగు మందు పిచికారి

**-డ్రోన్‌ల సహాయంతో పురుగు మందును పిచికారి చేయించిన రైతులు**

**-సమయంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందంటున్న రైతాంగం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వరి, పత్తి పంటలకు పురుగు మందు పిచికారి చేయించుటకు రైతులు అనేక అవస్థలు పడుతున్న ఈ తరుణంలో అత్యాధునిక పద్ధతుల్లో డ్రోన్‌లు సహాయంతో మందును పిచికారి చేయించే పద్దతిని నానో మైక్రోన్ టెక్నాలజీ వారు రైతాంగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని



వర్కాషాపు గ్రామ సమీపంలో ఆడ, మగ సీడ్ వరి పంటను వేసిన రైతాంగం తమ పంట పొలాలకు పురుగు మందులను పిచికారి చేయించుటకు సోమవారం డ్రోన్‌ల సహాయంతో పంట పొలాలపై పిచికారి చేయించారు. డ్రోన్‌లతో పురుగుమందులు వెదజల్లుతుంటే అనేక మంది రైతులు ఆసక్తిగా చూశారు. నానో మైక్రోన్ టెక్నాలజీ డ్రోన్‌ల నిర్వహకులు పృద్వీరాజ్, కుమార్‌లు ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. ఈ డ్రోన్‌ల సహాయంతో పురుగు మందు పిచ్చికారి చేయించడం వల్ల 20 శాతం మందు ఆదా అవ్వడంతో పాటు రైతుకు సకాలంలో పంటపై మందులు వేదజిల్లా తద్వారా తెగుళ్ళు నివారించుకోవచ్చునని, తక్కువ ఖర్చుతో డ్రోన్‌ల సహాయంతో పురుగు మందుల పిచికారి జరుగుతుందని తెలిపారు. ఎకరానికి రూ.400లు డ్రోన్‌కు వసూలు చేయనున్నట్లు వారు తెలిపారు.

**-ఎంతో ఉపయోగకరం .. రైతాంగం**

డ్రోన్‌ల సహాయంతో పంట పొలాలకు పురుగు మందును పిచికారి చేయించడం ఆసక్తి కరంగా ఉందని డ్రోన్ సహాయంతో పిచికారి చేయడం వల్ల పురుగుమందు ఆధా అవ్వడంతో పాటు కూలీల సమస్య కూడా తీరుతుందని వారు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగు మందు పిచికారి చేయించే అవకాశం కలిగిందని ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.

### బంగారు తల్లి పథకంతో పేదింటి

# కుటుంబాల్లో వెలుగు నింపింది కాంగ్రెస్: భట్టి

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు మంజూరైన చెక్కులు పంపిణీలో మదిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాటనఆలడుతూ.... ఆడపిల్లలు పుడితే భారం అనుకునే సంఘటనలు చూసి పేద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ హాయాంలో బంగారు తల్లి పథకాన్ని తీసుకొచ్చామని గుర్తు చేశారు. బంగారు తల్లి పథకంతో పేదింటి కుటుంబాల్లో వెలుగు నింపినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు బడ్జెట్ నేడు బడ్జెట్ రూ. 3లోల కోట్లకు పెరిగిందని, కానీ కళ్యాణలక్ష్మీ పథకానికి మాత్రం రూ. లక్ష నూట పదహార్లు మాత్రమేనని ఇస్తున్నారని అన్నారు. పెరిగిన బడ్జెట్ ప్రకారంభ పథకానికి ప్రభుత్వం నిధులు పెంచుకుంటే బాగుంటుందని ఆ బాద్యత రాష్ట్ర ప్రభుత్వానికి



ఉందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కళ్యాణలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరుకునే వాళ్ళలో తాను ముందుంటానని అన్నారు. అనంతరం ఆళ్ళపాడు ఆయకట్టుకుసాగర్ నీటి సమస్యపై ఎన్ఎస్పీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న రైతులు తమ ఆవేదనను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్ళారు. భట్టి విక్రమార్క అధికారులతో సమీక్ష నిర్వహించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నం చేయాలని తాను కూడా ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. రెగ్యులేటర్ లేకపోవడం వల్ల సమస్య తలెత్తుతుందని, దానిని పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పీటీసీ సభ్యులు మోదుగు సుదీర్‌బాబు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, జిల్లా డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెష్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, సర్పంచ్లు భాగం శ్రీనివాసరావు, సుబ్బారావు, రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా భద్రునాయక్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో మోసాలంటూ వచ్చిన వార్తలను ఖండించిన స్టోరేజ్ యజమానులు

**మధిర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రస్తుతం తాము ఎవరి వద్ద రైతుల నుండి మిర్చి కొనుగోలు చేయడం లేదని మధిర మండలంలోని కోల్డ్ స్టోరేజీల యజమానులు తెలిపారు. 2రోజుల క్రితం జీలుగుమాడు రైతులు మిర్చి బస్తాలను ఇల్లందులపాడు ప్రాంతంలోని గణేష్ కోల్డ్ స్టోరేజ్ వద్దకు తీసుకువెళ్ళి తూకం వేయించగా ఒక్కో బస్తాకు (టిక్కి) 3కేజీల కిలోలు తక్కువ బరువును చూపడం పట్ల అవాక్కైనా రైతులు ఈ విషయాన్ని మధిర పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి విధితమే. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు కోల్డ్ స్టోరేజ్ యజమాన్లను విచారించారు. ఈ విషయమై పట్టణ ఎస్సై సోమసతీష్‌కుమార్ లీగల్ మెట్రోలజీ అధికారులకు సమాచారం ఇచ్చి తూకాలకు సంబంధించి కాటాలను పరిశీలించాలని రైతులుఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరారు. ఈ సందర్భంగా స్టోరేజీల యజమానులు మందడపు రామకృష్ణ, కళ్యాణపు పుల్లారావు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఆన్ సీజన్ కొనసాగుతున్నదని రైతుల వద్ద నుండి కొనుగోలు ప్రక్రియ చేయడం లేదని తెలిపారు. రైతులు ఆరోపించిన విధంగా జీలుగుమాడు గ్రామానికి చెందిన మిర్చి కొనుగోలు దారుడు రైతుల నుండి కొనుగోలు చేసే ఉన్నాడని, దీనికి తమకు ఎటువంటి సంబందం లేదని వారు తెలిపారు. అధికారులు కాటాలను తనిఖీ చేసుకొని తీడాలేంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ ప్రాంత రైతుల నుండి మిర్చి కొనుగోలు ప్రక్రియను ఏళ్ళనుండి కొనసాగిస్తున్నామని, రైతుకు నష్టం జరిగే చర్యలకు యాజమాన్యాలు పాల్పడలేదని వారు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మధిర మండలంలోని కోల్డ్ స్టోరేజీలలో జరుగుతున్న రైతు మోసాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని బీజేపీ నాయకులు ఏలూరు నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, పాపట్ల రమేష్ తదతరులు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్ధలాలు పంపిణీ చేయాలి

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్ధలాలు కేటాయించాలని వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మధిర శాసనసభ్యులు, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు తేనే వెంకటేశ్వర్లు (నవతెంగాణ), సురభి వెంకన్న (సాక్షి), తమ్మరపు వెంకటేశ్వర్లు (వార్తా)లు మాట్లాడుతూ.... మండల కేంద్రాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్ధలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తూ అద్దె ఇంట్లో కిరాయికి ఉంటూ ఆర్దిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారన్నారు. మండల పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు ప్లాట్లుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్లస్ధలాలు ఇవ్వాలని కోరారు. వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి పంపిణీ చేయాలని సూచించారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వినతిపత్రం పరిశీలించిన శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ స్ధలాన్ని గుర్తించి జర్నలిస్టులకు అందజేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో జర్నలిస్టులు తమ్మారపు బ్రహ్మం, పారా శ్రీనివాసరావు, మన తెలంగాణ, నమస్తే తెలంగాణ, రేగళ్ళ శ్రీనివాసరావు సూర్య, యార్లగడ్డ శ్రీనివాసరావు ఆంధ్రప్రభ, మందా సత్యానందం మనం, దేగల వేలాద్రి ప్రజాజ్యోతి, షేక్ బాజీ షరీఫన ఆదాబ్ హైదరాబాద్, రామారావు దిశా, వై గౌతమ్ నిజం, షేక్ బడే టైమ్స్ ఆఫ్ వార్తా, షేక్ మదర్ జనసముద్రం, మాగి ముఖేష్ ప్రజాగొంతుక, డి రాకేష్ నేటి తెలంగాణ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడిని ఆదుకున్న సీపీఎం పార్టీ

**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన మౌలాలి వెంకయ్య అను ఇతనికి గత కొన్ని సంవత్సరాలుగా వెన్నునొప్పితో బాధపడుతున్న కనీసం సంవత్సరం నుంచి నడవాలని స్ధితిలో ఉంటే గ్రామ సీపీఎం పార్టీ ఆద్వర్యంలో రూ. 6వేలు సోమవారం మమత హాస్పిటల్‌లో తనైన శైలిలో మమత హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడిన సీపీఎం నాయకులు ఉమ్మనేని రవి, కళ్యాణపు బుచ్చయ్య, తమ్మరపు లక్ష్మణ్, వి లక్ష్మణరావు, గ్రామ ఉపసర్పంచ్ చంద్రయ్య, జొన్నగట్ల సునీత, పున్నమీ రాంబాబు, కోట కాటయ్య తదితరులు పాల్గొన్నారు.






## కళ్యాణలక్ష్మీ పథకం దేశానికి ఆదర్శం



**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బోనకల్ రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాల కళ్యాణలక్ష్మీ చెక్కులను నేరుగా లబ్దిదారులకు సోమవారం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో కళ్యాణలక్ష్మీ పతకం గొప్ప పథకమని ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మధిర నియోజకవర్గంలో లక్షలాది కుటుంబాలకు భరోసాగా నిలిచిందని, ఇటువంటి గొప్ప పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో వేణుమాదవ్, మండలం ఎంపీటీసీ బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఆళ్ళపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, గోవిందపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ సుబ్బారావు, మోటమర్రి సర్పంచ్ కె విందు, కాంగ్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, కలకోట సొసైటగీ అధ్యక్షులు రామకోటేశ్వరరావు (కోటి), కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుర్గారావు , వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం రైతులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్దితి ఏంటి? భట్టి



**బోనకల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఆళ్ళపాడు కెనాల్ సాగర్ నీటి సమస్యను పరిశీలించేందుకు క్షేత్ర పర్యటన చేసిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... పంటలన్నీ వేసి ఉన్నాయని నీటి సమస్య తలెత్తడంతో అవి ఎండిపోయే పరిస్దితి దాపురించిందని అన్నారు. రైతులు నీరు లేక ఎండిపోయిన తమ మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు భట్టి విక్రమార్కను పంట చేలకు తీసుకువెళ్ళారు. ఎండిపోతున్న మొక్కజొన్న కంకులను భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు 800క్యూసెక్కుల నీటిని పూర్తిస్ధాయిలో విడుదల చేసినప్పుడు మాత్రమే వారబందిని పెట్టాలని, కానీ రావాల్సిన నీటి కంటే తక్కువ స్ధాయిలో కేవలం 400క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ వారబంధి పెట్టడం సరైన పద్దతి కాదన్నారు. ఈ ప్రభుత్వం పంటలకు 50శాతం కూడా నీళ్ళు అందించలేక పోతున్నారన్నారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు 800క్యూసెక్కుల నీళ్ళు రావాల్సి ఉండగా కేవలం 400క్యూసెక్కుల నీళ్ళు వచ్చినప్పుడు వార బంధి పెట్టడం ఎందుకూ అన్నారు. పూర్తి స్ధాయిలో నీటి పంపిణీ జరిగినప్పుడు వారబంది పెట్టడం సరైన పద్దతి కాదని ఆ నీటి పంపిణీ మరికొన్ని రోజులు పెంచాలని అన్నారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ ముందస్తుగానే ఈ మట్టి నీటిని అడ్డుకునే ఏవైతే ఉన్నాయో... వాటిని అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తే నీటి సరఫరా అనేది పూర్తిస్ధాయిలో జరుగుతుందని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని ఎక్కడెక్కడ రెగ్యులేటర్స్ అవసరం ఉన్నాయో... వాటిని నిర్మించాలని అన్నారు. భట్టి విక్రమార్క పంటచేలో రైతులతో కలిసి భోజనం చేశారు.




# స్థానిక సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ఒక్కరోజు నిరాహారదీక్ష

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పాండురంగాపురం పంచాయతీ పరిధిలో సుమారు 70 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దాసరి రమేష్ నేతృత్వంలో సోమవారం ఒక్కరోజు కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేశారు. 2018 నుంచి గ్రామ రెవెన్యూ రికార్డు వ్యవస్థ రద్దు చేయడం వల్ల అనుభవదారుడు కాలం చేసినా పహణీ నకలు ఇవ్వడం లేదని, దానివల్ల గ్రామ ప్రజలు అన్ని రకాల హక్కులను కోల్పోతున్నామని, ధరణి 2018 చట్టం సాదా బైనామాకు వీలు లేకుండా పోయిందని, దీనివల్ల పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేసి పహణీ పోవడం వల్ల రైతులకు బ్యాంకు లోన్‌లు మాఫీ కావడం లేదని, పామాయిల్ మొక్కలు డ్రిప్ సబ్సిడీ కూడా రావడం లేదని, రెవెన్యూ భూమిని మొత్తం నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని అన్నారు. ధరణి 2018ని రద్దు చేసి అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ నిరసనలో వైస్ ఎంపీపీ గురవయ్య, కోటి తిరుపతయ్య, దేశబోయిన శ్రీరాములు, ఉప్పయ్య, భద్రయ్య, జన్నారెడ్డి, వెంకటరెడ్డి, వీరస్వామి, వెంకటయ్యలు పాల్గొన్నారు.




## రేషన్‌కార్డులు జారీలో ప్రభుత్వం వైఫల్యం

*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



ధరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా రేషన్‌కార్డులు జారీలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పగడాల అఖిల్, ఎస్‌కే చాంద్‌పాషాలు ఆరోపించారు. జూలూరుపాడులో తహసీల్దార్ శారదను కలిసి వినతి పత్రం అందించారు. మీ సేవా కేంద్రాల వదనద నూతన కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకొని నెలలు గడుస్తుందని, ఆన్‌లైన్‌లో డీఎస్‌వో పెండింగ్ అని చూపిస్తుందని, మండలంలో వందల సంఖ్యలో ధరఖాస్తు చేసుకున్నారని, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ధరఖాస్తు దారులు ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో నిజమైన అర్హులను గుర్తించి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని విజ్ఞపిపత చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, గంజి మధు, వీరస్వామి, సురేష్‌లు పాల్గొన్నారు.

## జేబీసీసీఐ సమావేశం వెంటనే నిర్వహించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



జేబీసీసీఐ 11వ వేతన సవరణలోభాగంగా తొమ్మిదో సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్ అన్నారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 3 రోజులు ఆందోళన చేయాలని పిలుపునిచ్చారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం జీకేవోసీలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం తొమ్మిదవ సమావేశం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వేజ్‌బోర్డు అంటే కేవలం మినిమం గ్యారెంటీ బెనిఫిట్ సాధించడమే కాదు చార్ట్ ఆఫ్ డిమాండ్‌లో మిగతా విషయాలపై చర్చలను ప్రారంభించి వెంటనే 11వ వేజ్‌బోర్డును అమలు చేయాలని బీఎంఎస్ పోరాడుతుందన్నారు. అందరూ కలిసి రావాలని కోరారు. శ్రీనివాసమూర్తి, పవన్‌కుమార్, సంగం చందర్, మొగిలిపాక రవి, ఫణి ప్రభ, ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం సహకార సంఘం కార్యాలయం భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ సర్వే నంబర్ 143లో 0.20 ఎకరాలు గతంలో కేటాయించారని, ఆ స్థలాన్ని రద్దు చేసి ఆఫీస్, గోదాము నిర్మాణం కోసం చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్‌లో సర్వే నంబర్1లో ఎకరం ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించాలని కోరారు. ప్రస్తుతం కొత్తగూడెంలో కేటాయించిన స్థలం చాలా దూరంలో ఉందని, ఎరువులు, విత్తనాల లారీలు వెళ్లేందుకు కూడా సరైన రవాణా సౌకర్యం లేదని, చిన్న రోడ్డు, మారుమూల ప్రాంతం, ఆ స్థలం పరిపాలనకు, 10 వేల మంది రైతులు వెళ్లి వచ్చేందుకు అనుకూలంగా లేదని, సర్వేనంబర్ 143లోని స్థలాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.



## మౌలిక సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



సాధారణమైనటువంటి మౌలిక సమస్యలు కూడా ప్రభుత్వాలు పట్టించుకుంటలేనటువంటి దిక్కుమాలినటువంటి పరిస్థితి మనది అని, ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. పాల్వంచ మండలం కరకవాగు ప్రాంతానికి చెందిన మహిళలను కలుసుకొని వారి సమస్యలు, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆమె అడిగి తెలుసుకున్నారు. పేదలకు కనీసం ఇల్లు లేనటువంటి పరిస్థితి డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై ఇంకా జాప్యం వీడటం లేదని, వృద్దాప్య, వితంతు వికలాంగుల పెన్షన్ 9 సంవత్సరాల అవుతున్న ఇంకా రాలేనటువంటి పరిస్థితి అని, దళితబంధు అసలే ఇవ్వడం లేదని, అధికార పార్టీ బంధువులకే అన్ని పథకాలు వస్తున్నాయంటూ ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మీ, దివ్య, శారద, రవళి, శ్రీలక్ష్మీ, బాలమణి, సత్తెమ్మ పాల్గొన్నారు.

## పోడు పట్టాల పంపిణీలో మొదటి విడతను పూర్తి చేయాలి

### - కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

పోడు పట్టాల పంపిణీ ప్రక్రియలో మొదటి విడతలో పట్టాలు పంపిణీ చేయనున్న 44 వేల ఎకరాల లబ్ధిదారుల పాస్ ఫోటోలతో పాటు విస్తీర్ణంలో సవరణలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తహసీల్దార్లను, ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి పోడు పట్టాలు జారీలో ఫోటోలు, విస్తీర్ణంలో వచ్చిన వ్యత్యాసాలను సరిచేసే అంశంపై తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదటి విడతగా విచారణ పూర్తి అయిన 44 వేల ఎకరాలకు పట్టాలు జారీ చేసేందుకు అప్‌లోడ్‌లో ఫోటోలు సరిగా లేనివి, విస్తీర్ణంలో వ్యత్యాసాలు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.




# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### - జీఎం పర్సనల్ బసవయ్య

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. సోమవారం ఉమెన్స్ సెల్, మహిళా ఉద్యోగులతో ఆయన సమీక్షించారు. మార్చి 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి సంస్థ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లపై కార్పోరేట్ ఏరియా ఉమెన్స్ సెల్, మహిళా ఉద్యోగులతో చర్చించారు. మార్చి 2వ తేదీన గురువారం మద్యాహ్నం 3 గంటలకు హెడ్డాఫీస్ ఆవరణలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించబ దుతుందని, గెలుపొందిన విజేతలకు 8వ తేదీన జరిగే ప్రధాన వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, కవితా నాయుడు, కిరణ్మయి, బేతి రాజు, గట్టు స్వామి, జీబీ అరుణకుమారి, ఏ.అరుణకుమారి, విజయకుమారి, వెంకటరమణ, వరప్రసాద్, సేవా సమితి కో ఆర్డినేటర్ షరీఫ్ పాల్గొన్నారు.

# బంగారు, వెండి పతకాలు సాధించిన పోలీస్ జాగిలాలను అభినందించిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన పోలీస్ జాగిలాలకు గత సంవత్సరం జూన్ మాసం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్స్ ట్రెనింగ్ అకాడమీలో శిక్షణ ఇప్పించడం జరిగింది. 8 నెలల శిక్షణ ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన మొదటి స్థానంలో నిలిచిన





గ్రేసీ బంగారు పతకాన్ని, రెండవ స్థానంలో నిలిచిన రీనాకు వెండి పతకాన్ని గెలుచుకు న్నాయి. జిల్లాకు కేటాయించ బడిన నార్కోటిక్స్ విభాగంలో శిక్షణ పొందిన ఈ రెండు జాగిలాలు అత్యంత ప్రతిభ కనపర్చి పథకాలను గెలుచుకోవ డం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ తన కార్యాలయంలో గ్రేసీ, రీనాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, ఆర్‌ఐలు దామోదర్, సోములు, ఏఆర్ ఎస్సై పెంటోజీరామ్, హెడ్ కానిస్టేబుల్ నాగుల్ మీరా (రీనా హ్యాండ్లర్), కానిస్టేబుల్ వెంకటేష్ ( గ్రేసీ హ్యాండ్లర్) తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వార్త

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*చుంచుపల్లి, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సకినాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బాదావత్ శాంతి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు ఈ సమావేశం జరగనుందని, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని, సిబ్బందిని ఎవరిని పంపించవద్దని సూచించారు.

## ఐడీవోసీలో బయోమెట్రిక్ హాజరు అమలు

**- గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



ఐడీవోసీ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు అమలు చేయనున్నట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు. సీఎం కేసీఆర్ హామీ మేరకు పాల్వంచ, మణుగూరు మున్సిపాలిటీల్లో చేపట్టనున్న పనులపై ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. పాల్వంచలోని చింతలచెరువును టూరిస్టు ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చింతలచెర్వు బ్యూటిఫుల్ పిక్నిక్ స్పాట్ కావాలని, పాల్వంచకు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తయారు చేసేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కార స్వభావాన్ని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీవోల సంఘం డైరీ ఆవిష్కరణ

*చుంచుపల్లి, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

మండల పంచాయతీ అధికారుల సంఘం నూతన సంవత్సర డైరీని జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీఎల్‌పీవో రమణారావు, ఎంపీవోలు గుంటి సత్యనారాయణ, ఖాన్, నారాయణ, లక్ష్మయ్య, కుమార్‌లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలన సాగిస్తోంది

*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి కుటుంబ పాలన సాగిస్తుందని, ఎన్నికల హామీని సీఎం కేసీఆర్ తుంగలో తొక్కి అబద్ధ మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆరోపించారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఉప ఎన్నిక వచ్చిన నియోజకవర్గాల్లో మాత్రమే అభివృద్దినిద పనులు చేస్తూ స్వార్ధపూరిత రాజకీయాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై ప్రజల సమస్యలను, బాగోగులను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నున్నా రమేష్, భూక్యా శ్రీను, సిరిపురపు ప్రసాద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## చిరంజీవి పెళ్లి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

*పాల్వంచ, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

మెగాస్టార్ చిరంజీవి సురేఖ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పాల్వంచ ఖాసీ మెగాఫ్యాన్స్ అధ్యక్షుడు అధ్యక్షుడు సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. పాల్వంచ లక్ష్మీదేవిపల్లిలో ఉన్న సాయిబాబా గుడిలో పూజల అనంతరం యాచకులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాసీం మాట్లాడుతూ... ఇలాంటి పెళ్లిరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఒడ్డుగూడెంలోని ఖాసీం ఇంటి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాబోయే రోజుల్లో ఎన్నో సినిమాలు తీసి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీకి రికార్డులను సృష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాసీం మస్తాన్, నాగరాజు, సారయ్య, ఇర్ఫాన్, హరీష్, అజర్, సందీప్, శ్యాం, దేవీ, సిద్ధు, రసూల్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయతండా వాసులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాలకోయతండా వాసులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న పాలకోయతండాలో ఏడు నెలలుగా మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు దాహార్తితో అల్లాడుతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్వంచ మున్సిపాలిటీకి కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ అభివృద్ధి మాత్రం ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు. పాల్వంచ



మున్సిపాలిటీకి పాలకవర్గం లేకపోవడంతో వార్డుల్లో ఇప్పటికీ కనీస సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లికా, కేతిని కుమారి, భూక్యా కళావతి, నాగేశ్వరరావు, చింతలచెరువు కమల, దీవ, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : కేడెం ఆల్బర్ట్

**- ప్లీనరి సమావేశాలకు భారీగా తరలిస్తున్న ఐఎన్‌టీయూసీ శ్రేణులు**

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ఆదేశానుసారంగా, జాతీయ ప్రధాన కార్యదర్శి, సెక్రటరీ జనరల్ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ బి.జనక్ ప్రసాద్ పిలుపు మేరకు ఈ నెల 22, 23 తేదీల్లో రెండు రోజుల పాటు ఐఎన్‌టీయూసీ ప్లీనరీ సమావేశాలకు సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ లేబర్ యూనియన్, తెలంగాణలోని సింగరేణి కోల్ మైన్స్ నుంచినుమారు 200 మంది ప్రతినిధులు, అదే విధంగా తొమ్మిది దేశాల నుంచి యూనియన్ ప్రతినిధులు, దేశంలో ఉన్నటువంటి సంఘటిత అసంఘటిత యూనియన్ ప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ ప్లీనరి సభలలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు కేడెం ఆల్బర్ట్



తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐఎన్‌టీయూసీ మహాసభలు జయప్రదం చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కోల్‌మైన్స్‌కి సంబంధించిన కార్మిక యూనియన్ ఐఎన్‌టీయూసీ ప్రతినిదులు అదే విధంగా రాష్ట్రాల వారీగా ఉన్న ప్రధాన యూనియన్ ప్రతినిధులు, అతిరథులు భారీగా హాజరవుతారన్నారు.

# దేవుడు వరమిచ్చినా పూజారి కరుణ ఇవ్వడం లే


**- సీసీ రోడ్లు మంజూరు చేసిన కలెక్టర్**

**- తీర్మానం ఇవ్వకుండా కొర్రీలు**

**కేసులంటూ నిరాకరించిన కార్యదర్శి**



*చంద్రుగొండ, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*
దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదు అన్నట్లుగా చంద్రుగొండ మండల కేంద్రమైన చంద్రుగొండ పంచాయతీ కార్యదర్శి పనితీరు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి... మండల కేంద్రమైన చంద్రుగొండ పంచాయతీ రాజీవ్‌నగర్‌లో ఎస్‌బీఐ బ్యాంకు చుట్టూ పక్కల గత 30 సంవత్సరాల క్రితమే అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద పలువురు స్థలాల కోసం తలా రెండు మూడు కుంటలు కొనుగోలు చేసి నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 30 కుటుంబాలు పైగా నివసిస్తున్నారు. అందులోనే మూడు రోడ్లు ఉండగా ఒక రోడ్డు సీసీ రోడ్డు నిర్మించారు. మిగిలిన రెండు రోడ్లలో మరో రోడ్డుకి సీసీ రోడ్డు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా, సీసీ రోడ్డు పోసేందుకు తీర్మానం కోసం సదరు కాంట్రాక్టర్ కార్యదర్శిని అడుగగా ఆ ప్రాంతంలో ఎలాంటి డెవలప్‌మెంట్ చేయరాదని ఆ భూమి ఇద్దరు అన్నదమ్ముల వివాదంలో ఉందని, కోర్టులో ఉన్నందున ఆ రోడ్డుకు తీర్మానం ఇవ్వడం కుదరదనడంతో ఆ ప్రాంత వాసులు సోమవారం పంచాయతీ కార్యాలయానికి వెళ్లి కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ సీసీ రోడ్డు వేయాలని ఆదేశాలు జారీ చేస్తే గ్రామ పంచాయతీ కార్యదర్శి తీర్మానం ఇవ్వకుండా నిరాకరించడం ఏంటని ఆ ప్రాంత వాసులు కార్యదర్శులు నిలదీశారు. ఆ భూమిలో ఎప్పుడు నుండో



నివాస గృహాల కోసం ఆభూమి అసలు పట్టే దారి నుంచికొనుగోలు చేసినారు. ఆ భూమిలోనే పక్కా భవనాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. అంటూ అప్పటి తహసీల్దార్ కనకదుర్గ ఆ భూమి పట్టాదారి నుంచి కొనుగోలు చేసినట్లుగా తీర్మానం రాసి ఇచ్చిన డాక్యుమెంట్స్ సైతం కార్యదర్శికి అందజేశారు. అదే కాక జేసీ కూడా తహసీల్దార్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా పరిశీలించి వాస్తవంగా ఆ భూమి పట్టాదారులు నుంచే కొనుగోలు చేశారని, ఆధారాలను పరిశీలించిన జేసీ ఆ భూమిపై సర్వహక్కులు నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్న వారికే ఉందంటూ నివేదిక ఇచ్చారు. ఇదిలా ఉండగా చంద్రుగొండ గ్రామానికి చెందిన వివాదానికి కారణమైన వ్యక్తి ఆ భూమి మాది అంటూ స్థానిక తహసీల్దార్ కారానయలయంలో సిబ్బందితో టాంపరింగ్ చేసిన కాగితాలతో కోర్టుని ఆశ్రయించారని బాధితులు తెలిపారు. తప్పుడు కేసు డాక్యుమెంట్‌లో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డు పోసేందుకు తీర్మానం ఇవ్వాలని కోరారు. లేనియెడల త్వరలో గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని బాధజతులు హెచ్చరించారు. ఇదంతా చూస్తే వెనకట చెప్పినట్లుగా దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడం లేదు అన్నట్లుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కథ ఉందని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**కార్యదర్శిని వివరణ కోరగా :** చంద్రుగొండ పంచాయతీలోని రాజీవ్‌నగర్ ఎస్‌బీఐ బ్యాంకు చుట్టుపక్కల ఉన్న నివాస గృహాల మధ్యలో ఉన్న రోడ్లకు సీసీ రోడ్లు మంజూరైన మాట వాస్తవమే కానీ ఆ ప్రాంతం అంతా కోర్టులో ఉన్నందున తీర్మానం ఇవ్వలేక పోతున్నామని తెలిపారు. ఈ విసయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని కార్యదర్శి వివరణ ఇచ్చారు.



# తూనికల్లో తేడాలు..భారీగా మోసాలు

**-బస్తాపై ముద్రణకు,తూకానికి తేడా**

**-పట్టనట్లే ఉన్న తూనికల కొలతల అధికారులు**

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*
ప్రజల అవసరం, అధికారుల నిర్లక్ష్యం కొందరు బియ్యం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. అక్రమాలకు అలవాటు పడిన కొందరు బియ్యం వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలను సైతం ట్యాంపర్ చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారు. తూనికల కొలతల శాఖ నిబంధనల ప్రకారం ప్రతి బస్తాపై తయారీదారుని చిరునామా,తయారు చేసిన తేదీ, నికర బరువు,బియ్యం ఏ రకానివో వివరంగా ముద్రించాలి. కానీ కొన్ని బ్రాండ్ల మినహా 90శాతం వరకు రకాలపై ఎలాంటి వివరాలు ఉండటంలేదు. ఏజెన్సీ ఏరియాలోని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని




కొందరు వ్యాపారులు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మండల కేంద్రంలోని కొంతమంది బియ్యం వ్యాపారులు 25కేజీలకు బదులుగా (మిషన్ల ద్వారా)23 కేజీలు మాత్రమే ప్యాకింగ్ చేసి అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నారు.నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమబియ్యం దందా చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మరి కొందరు వ్యాపారులు తమ దుకాణాల్లో రెడిమెడ్ సంచుల్లో బియ్యాన్ని నింపి 25 కేజీల బస్తాలుగా చూపుతూ... ప్రజలకు అమ్ముతున్నారు. బియ్యం షాపులో ప్రజలు బియ్యం కొనాలంటేనే భయపడుతున్నారు. తూనికల్లో తేడాలతో పాటు రేషన్ బియ్యాన్ని మళ్లీ తామే కొనుగోలు చేస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. మణుగూరు, పినపాక,అశ్వాపురం తదితర ప్రాంతాల్లో బియ్యం సిండికేట్ వ్యాపారులు లక్షల రూపాయలు ఆర్జిస్తూ...సామాన్యుడిని దోచుకుంటున్నారు. అంతేకాకుండా మణుగూరు,పినపాక మండల సరిహద్దుల్లో బిటిపిఎస్ ఉండటం వలన అక్కడ పనులు చేస్తున్న కార్మికులు చేసేది లేక తక్కువ తూకం ఉన్నప్పటికి అవసరాల కొద్ది కొనుగోలు చేసి మోసపోతున్నారు. ఇప్పటికైన తూనికల కొలతల అధికారులు బియ్యం దుకాణాలతో ఆకస్మిక తనిఖీలు చేసి రైస్ నాణ్యతను,ప్యాకింగ్ అయే సంచులను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో వేసవి ఎండదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి నెల నుంచే ఎండలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, ఆస్పత్రుల్లో అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధిహామీ పథకం పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, మందులను ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వేసవిలో పాటించాల్సిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను సిద్ధం చేయాలని అన్నారు. మండల, మేజర్ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల సంరక్షణ చర్యలపై జాగ్రత్తలు తెలియజేయాలని సంక్షేమాధికారికి సూచించారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో వేసవిలో ఆరోగ్య పరిరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రధాన కూడళ్లలో మంచినీటి కియోస్కులు ఏర్పాటు చేయాలని, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని చెప్పారు. మంచినీటి పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలని, లీకేజీలు ఉంటే తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# తల్లిబిడ్డల సంక్షేమం కోసమే న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**- మండల వైద్యాధికారి కనకం తనూజ**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*
తల్లిబిడ్డల సంరక్షణ కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చంద్రుగొండ మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజ అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పరీక్షలు చేయించారు. గర్భిణీలకు వైద్యాధికారి కిట్లను అందించారు. ప్రభుత్వం ఆస్పత్రులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆస్పత్రులను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారన్నారు. ముఖ్యంగా గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా అన్ని సౌకర్యాలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించాలని చెపానవరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునందన సాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, స్టాఫ్ నర్సు శంకరమ్మ, కేవీ టీమ్ రేఖన, నీలిమ, ఎల్‌టీ కిరణ్, ఏఎన్‌ఎంలు, డీఈఓ ప్రశాంత్, ఆశాలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, అభయహస్తం అమలుకు పోరాడుదాం

## ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ డిమాండ్




ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

మాట తప్పదు మడమ తిప్పను అన్న కేసీఆర్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టగానే డ్వాక్రా మహిళలకు టోకరా వేస్తున్న ప్రభుత్వ వైఖరిపై పోరాడుతామని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళల సమస్యలను పరిష్కరించి, తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం కలెక్టరేట్ ముందు వందలాదిమంది మహిళలతో భారీ దర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రగతిశీల మహిళా సంఘంపై పీవోడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోకినపల్ల లలిత అధ్యక్షతన జరిగిన సభలో నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య వక్తగా హాజరైన చంద్ర అరుణ ప్రసంగిస్తూ డ్వాక్రా మహిళలు తమ కష్టార్జితంతో రూ. వేల కోట్లు పొదుపు చేసి బ్యాంకులో జమ చేసి రుణాలు పొందుతున్నారు. ప్రతి నెలా వారంలోపు 12శాతం వడ్డీ చెల్లిస్తున్నారన్నారు. మహిళలను కోటేశ్వర్లు చేస్తానని నోటి కాడ కూడును గుంజుకపోవడం రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ విధానాలలో భాగమని ఆమె అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం తిరిగి వడ్డీ డబ్బులు ఇవ్వకుండా, నిర్లక్ష్య వైఖరి చూపిస్తుదన్నారు. వడ్డీలేని రుణాలు నయా పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభయ హస్తం పతకం కింద సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, పథకం అమలు చేయకుండా, వారి డబ్బు తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను దగాచేస్తుందన్నారు. పొదుపు చేసిన సంఘాలకు రివాల్వింగ్ పండు ఇవ్వటం లేదని, రూ. 10లోల వరకు ఇస్తామన్న వడ్డీ రుణాలు, వట్టిమాటగా మిగిలిందన్నారు. ఆమ్ ఆద్మీ ద్వారా సభ్యురాలి పిల్లల చదువులకిచ్చే స్కాలర్షిప్ సభ్యురాలు మరణిస్తే ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం, జీవనజ్యోతి, ఎస్సీ,ఎస్టీ మహిళలకు ఇచ్చే రాయితీ, ఇన్సూరెన్స్ తదితర స్కీంలన్నింటికి టీఆర్ఎస్ ప్రభుత్వం సున్నా చుట్టిందన్నారు. పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి లేదు గానీ, మహిళలు మరింత అప్పుల పాలయ్యారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ లేని రుణాలు వస్తాయని ఆశించి, కొద్ది మంది మహిళలు తీసుకున్న అప్పులు తిరిగి నూటికి నూరు శాతం బ్యాంకులకు సకాలంలో బకాయిలు చెల్లిస్తున్నారనీ ఆమె అన్నారు. బకాయిలు రికవరీ చేసే బాధ్యత బ్యాంకు సిబ్బదికి లేదు. లోనింగ్ ప్రొసెస్ కింద రూ. లక్షకు రూ. 2వేలు చొప్పున నిర్ణయించుకోవటం రూ. 20లక్షల రుణం ఇస్తే, ముందుగానే రూ. 2లక్షలు కట్టించుకుంటున్నారు. వీటికి వడ్డీ మాపీ లేదు. రికరవీ గ్యారంటి ఉంది. డ్వాక్రా, స్త్రీనిధి సభ్యులకే బాధలంటే, వివోలకు పనిభారం పెరిగింది. వీరు 18రకాల పనులు చేయాలి. దినసరి కూలీకి నెల మొత్తం వచ్చే అంత కూడా వీరి వేతనాలు లేవు. ఐకెపి సిబ్బందికి వేతనాలు సకాలంలో రావటం లేదు. బకాయిలు వసూలు చేసే సమయంలో ఎదురయ్యే విమర్శలు, అధికారులు పెట్టే టార్గెట్లు పడ్డ వారి ఇండ్లను జప్తు చేయమనే ఆదేశాలు వీటన్నింటితో రెండు వైపులా వత్తిళ్ళకు లోను అవుతున్నారు. కావునా డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, అభయహస్తం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని బకాయిలు చెల్లించాలనీ, అభయహస్తం పథకం అమలు చేయాలి. లేదా 9శాతం వడ్డీ కలిపి చెల్లిస్తాం అన్న హామీని అమలు చేయాలనీ, 57సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలనీ డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలనీ, రూ. 20లక్షలు వడ్డీ లేఇన రుణాలు ఇవ్వాలన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చట్లగుండ్ల శిరోమణి ప్రసంగిస్తూ చనిపోయిన సభ్యురాలి బకాయిలను రద్దు చేయాలనీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఇచ్చే రాయితీ అమలు చేయాలనీ, ఆమ్ ఆద్మీ జీవనజ్యోతి నేషనల్ రూరల్ లైవ్లి హుడ్ మిషన్ ఇన్సూరెన్స్ తదితర స్కీమయులన్నీ అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లోన్ ప్రొసెసింగ్ క్రింద డబ్బు మినహా యించుకునే పద్దతిని ఉపసంహరించుకోవాలనీ, రూ. 20లక్షల లోన్ పొందిన లబ్దిదారుల నుండి బ్యాంకులు రూ. 2లక్షలు జమ చేయించుకునే పద్దతిని ప్రభుత్వం రద్దు చేయాలనీ ఆమె డిమాండ్ చేశారు. శ్రీనిధి భ్యాంకులను మండలాల పరిధిలో ఏర్పాటు చేయాలనీ వ్వాక్రా మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధిని కల్పించాలనీ వీవోల వేతనం నెలకు రూ. 10వేలు ఇవ్వాలనీ, ఐకెపి సిబ్బందకిచ్చే వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలనీ ఆమె డిమాండ్ చేశారు. బకాయిఉలు వసూలు చేసిన సిబ్బందికి 1శాతం ఇచ్చే పద్దతిని తిరిగి పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆస్తులను బడా కార్పొరేట్ వర్గాలకు దొచిపెడుతూ ప్రజలను మాత్రం నిత్యం పేదరికంలో దారిద్రంలో నెట్టి జీవించలేని పరిస్థితులు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేట్ బడ పెట్టుబడుదారుడు, అదాని, అంబానీ తదితర బడా వ్యాపార వర్గాలకు మోడీ సేవ చేస్తున్నాడని, ప్రజలకు మాత్రం అబ్చేదిన్, అమృత్ భారత్ మాటన దగా చేస్తున్నాడని ఆయన విమర్శించారు. పొదుపు చేసిన డబ్బులను తిరిగి పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపు విధానాలపై రాజీలేని పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంరఘం జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీలక్ష్మీ, ఉపాధ్యక్షురాలు ఆవుల మంగతాయి, జిల్లా కోశాధికాఇర శీలం పూలమ్మ, గోకినపల్లి సరోజని, గుడుచుట్టు వసమతి, బందెల లలిత, ఇస్లావత్ స్వాతి, గంటా వెంకట నర్సమ్మ, అమ్మర్లపూడి కోటమ్మ, పరిమళ, నీల, చైటన్య, కొట్టే సత్యవతి, ఎస్కె షాస్, కె భారతమ్మ, కంపసాటి మమత, టి సరోజిని, సుగుణమ్మ, జే వనిత, కేలోత్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి

## ఐఎఫ్‌టీయు డిమాండ్




ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలో గత 4నెలల నుండి గ్రామాలలో పనిచేసే గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ అప్పారావు, జిల్లా కార్యదర్శి పి రామదాస్ మాట్లాడుతూ.... జిల్లాలో దాదాపు 12వేల మంది గ్రామ పంచాయితీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రరకలజ ఆరోగ్యాలు కాపాడుతున్నారు. కానీ వారికి నెలవారి వచ్చే వేతనాలు సక్రమంగా రాక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వారి ఆరోపించారు. జిల్లాలో కలెక్టర్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్ళిన ఎటువంటి ఫలితం లేదని, దాదాపు 3నెలల నుండి జీతాలు రాక కార్మిక కుటుంబాలు తీవ్ర దుర్బరమైన జీవనం సాగిస్తున్నారని, వారు ఆరోపించారు. కావున వెంటనే జిల్లా అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికీ చాలీ చాలని వేతనాలతో జీవనం గడుస్తున్న కుటుంబాలకు వచ్చే వేతనాలు సక్రమంగా రాక ప్రతి రోజు జీతాల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు. కావున వెంటనే గ్రామ పంచాయితీ కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని, సర్పంచ్‌లు కార్యదర్శుల వేధింపులు నిలిపివేయాలని, లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. పంచాయితీ కార్మికులు తమ వేతనాల పెంపుదల కోసం బకాయిల కోసం భవిష్యత్తులో జరిగే ఆందోళనకు సిద్దంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బిక్షం, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేస్, సైదులు, రాజు, రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.




# ఆందోళన అవసరం లేదు

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

## దశల వారి ప్రక్రియకు కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :



అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు కూడా ఆందోలన చెందాల్సిన అవసరం లేదని ఖమ్మం జల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సూచన మేరకు జర్నలిస్టుల బృందం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇచ్చిన హామీలను వర్తింపచేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి తమ న్యాయబద్దమైన సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు మాట్లాడుతూ.... అనేక ఏళ్ళుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకొని అనేక కష్టనష్టాలను అనుభవిస్తూ నిరంతరం పనిచేస్తున్నారని, అటువంటి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొందరికే సర్వే జరిగిందని, మిగిలిన వర్కింగ్ జర్నలిస్టు అందరికీ సర్వే జరిపించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన జర్నలిస్టులకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. దీనికి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ స్పందిస్తూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ప్రక్రియ కొనసాగుతుందని, ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇతర ప్రాంతాలకు చెందిన వారిని గుర్తించి లోకల్ వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. దశల వారి ప్రక్రియలో భాగంగా అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, యూనియన్ జిల్లా, నగర నాయకులు పానకాలరావు, వేర్పుల నాగేశ్వరరావు, మోహన్, మందుల వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, పురుషోత్తం, వెంకటేష్, పప్పుల ఎణుగోపాల్, ఉపేందర్, బండికుమారి, ప్రకాష్, మనోహర్, నాగరాజు, ఖాసీం, గణేష్, జి కుమార్, రామారావు, నరేష్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ వేటు

ఖమ్మం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

విధుల నిర్వహణలో వైఫల్యం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, సరుకుల దుర్వినియోగం పై మహాత్మా జ్యోతిభాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, ఎఉ్రపాలెం ప్రిన్సిపాల్‌గా పూర్తి అదనపు బాద్యతలు నిర్వర్తిస్తున్న ఎండి నసీమాబేగంను సస్పెన్షణ్ విధిస్తూ, మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డి మల్లయ్య బట్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శి అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థాదనం విడిచి వెళ్ళరాదని ఆ ఉత్తర్వుల్లో ఆయన ఆదేశించారు. బెల్లంపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిఆల్ జి నిరోషాఆను ఎర్రుపాలెం మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల కు బదిలీ చేస్తున్నట్లు మరో ఉత్తర్వుల్లో కార్యదర్శి పేర్కొన్నారు.




# శ్రీమంత్‌రెడ్డి సొసైటీ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*



శ్రీమంత్‌రెడ్డి ఎడ్యూకేషన్ అండ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అశోక్‌నగర్‌కు చెందిన తరగపూడి వెంకటరమణ, శ్రీలత దంపతుల కుమారుడు అవనీష్ తేజ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయాన్ని సొసైటీ నిర్వహకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్బారెడ్డి, బి.కరుణాకర్, బి.రమణకుమార్, టి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషాదినోత్సవం

*అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.*



అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సోమవారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాతృభాషాదినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నేల ఎల్లపుడు పచ్చదనంతో నిండి తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తెలుగుతల్లి ఆశిస్తున్నట్లుగా తన ఎడమచేతిలో చేతికొచ్చిన పంట, కుడి చేతిలోవున్న కలశం తెలుగు ప్రజల జీవితాలు మంచిమనసుతో నిండుగా కలకాలం వర్ధిల్లాలని, తెలుగు ప్రజలకు అవసరమైన వాటిని తెస్తున్నట్లు సూచించే తెలుగుతల్లి, రైతు, చిన్నారులు విచిత్ర వేషధారణలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆట పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ కోఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న, వార్డుసభ్యురాలు దేవరపు యాకమణి, పేరెంట్స్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోర్ ఇంక్లైన్ పంచాయతీ సమస్యలను త్వరలో పూర్తి అయ్యేలా చూడాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*



ఫోర్ ఇంక్లైన్ పంచాయతీ సమస్యలను త్వరలో పూర్తి అయ్యేలా చూడాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. సర్పంచ్ కాశీ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండిఈ రజాక్‌తో కలిసి ఇటీవల జీఎంకు విన్నవించారు. జీఎం స్పందించి వెంటనే అధికారులకు ఆదేశించారు. దీంతో సోమవారం ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏరియా సర్వే ఆఫీసర్ సదానందం, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్యాలు పంచాయతీలో పరనయటించి సమస్యలను పరిశీలించారు. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గౌస్, నిమ్మల రాజేశ్వరరావు, సర్పంచ్ కాశీ, శంకర్‌బాబు, క్రాంతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పొత్తులు ఉన్నా లేకున్నా ఎన్నికల బరిలో నిలుస్తాం

**-ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు**

**-కేంద్ర ప్రభుత్వంపై సమరశంఖం పూరించాలి**

**-నిరుపేదలకు అండగా ఎర్ర జెండా**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*

భవిష్యత్తులో పొత్తులు ఉన్నా లేకున్నా ఎన్నికల బరిలో నిలుస్తామని, ప్రతి ఒక్క కార్యకర్త ఎర్రజెండా పార్టీ ఎరుపెక్కించేందుకు సైనికుల్లా పని చేయాలని, నిరుపేదలకు అండగా పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు గిరిజన భవన్‌లో నిర్వహించిన సీపీఐ పినపాక నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న



ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై సమరశంఖం పూరించాలన్నారు. నిరుపేదల పక్షాన ఎర్రజెండా అండగా ఉండి పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి గురించి పట్టించుకోవడం లేదని, అంబానీ, ఆదానీ లాంటి పెద్ద కార్పోరేట్ వ్యాపారులకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు. ఎల్‌ఐసీ, పోస్టల్, రైల్వే లాంటి సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజల జీవన శైలి మారడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. భవిష్యత్తులో పొత్తులు ఉన్నా లేకున్నా సీపీఐ ఖచ్చితంగా ఎన్నికల బరిలో నిలుస్తుందని దీనికి అందరూ సైనికులై పని చేయాలని కోరారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషాలు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇస్తున్న హామీలు ఎన్నడూ అమలుకు నోచుకోలేదని అన్నారు. సీపీఐ పోరాటాల ఫలితంగానే పోడు భూములకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. పినపాక నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ బలమైన క్యాడర్ కలిగి ఉందని అనేక మార్లు ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీటీసీ, ఎంపీసీలుగా గెలిచిన చరిత్ర ఉందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. భూములు కోల్పోయిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు కొన్ని పార్టీలు ఇచ్చే హామీలు అసలు నమ్మవద్దన్నారు. పార్టీ మీటింగ్‌లకు కొన్ని పార్టీలు డబ్బులు ఇచ్చి కార్యకర్తలను తీసుకెళ్లే సంస్కృతి తయారు చేస్తున్నారని కమ్యూనిస్టు పార్టీ మీటింగ్‌లకు కార్యకర్తలు, నాయకులు సొంత ఖర్చులతో వస్తున్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పాకాలపాటి లలితమ్మ, పాకాలపాటి చందు, సరెడ్డిపుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మీకుమారి, రేస్ ఎల్లయ్య, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సొందె కుటుంబరావు, అనంతనేని సురేష్, పద్మనాభరాజు, కొంగర సతీష్, లడ్డ, కృష్ణ, రమేష్, సర్వర్, అక్కి నర్సింహారావు, పి.నాగేశ్వరరావు, మనోహరచారి, సత్యనారాయణ, వై.రాంగోపాల్, మల్లిఖార్జున్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, సతీష్, కామరాజు, లక్ష్మయ్య, రామారావు, భద్రయ్య, తోట రమేష్, ఎస్వీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వలసకూలీలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.*

ఇతర రాష్ట్రాలనుండి వచ్చి మండలంలో వివిధ పనులుచేస్తున్న వలస కూలీ మహిళలు, గర్భిణీలు, చిన్నారులు శిశుసంక్షేమ శాఖ అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బీజీకొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో మండలపరిధిలోని సీతారామపురం, బీజీకొత్తూరు సమీపంలోని ఇటుకబట్టీలలో పనిచేస్తున్న 73మంది వలసకూలీలకు, గర్భిణీలకు, వారి పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార ్యక్రమంలో మల్లెలమడుగు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ శైలజ, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

# అడవుల రక్షణకు ప్రత్యేక చర్యలు

**-ఫారెస్టులో ఫైర్‌లైన్స్ ఏర్పాటు**

**-వన్యప్రాణి సంరక్షణకు ప్రత్యేక దృష్టి**

**-మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మొహియుద్దీన్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:*



అడవుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వన్య ప్రాణుల సంరక్షణపైనే ప్రత్యేక దృష్టి పెట్టామని మణుగూరు ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మొహియుద్దీన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎఫ్‌డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అడవుల్లో రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని ఫైర్ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అడవిలో వేసవిలో చెట్ల ఆకులు రాలు కాలంలో మంటలు చెలరేగకుండా అడవుల రక్షణ కోసం ప్రత్యేకంగా నాలుగు ఫైర్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో అడవుల రక్షణపై పశువుల కాపరులు, ఫారెస్టు సమీపంలోని స్థానిక ప్రజలకు అడవులకు నిప్పు పెట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని మండలాల్లో మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. వన్య ప్రాణుల దాహర్తి తీర్చేందుకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేస్తున్నామని, సాధ్యమైన వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ట్రెంచ్‌లు కొడుతున్నామని అన్నారు. అడవుల్లో ఫైర్ టవర్స్ ఏర్పాటుతోపాటు మోడీ శాటిలైట్ ద్వారా అలర్ట్ వస్తుందన్నారు. నీరు నిల్వ ఉండేందుకు అడవుల్లో వాటర్ శాసర్ ఫిట్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా సాల్ట్‌లిక్స్ ఏర్పాటు చేస్తుమన్నారు. మణుగూరు అర్బన్ పార్కు 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. గేట్, బెంచీలు, హర్ట్స్, సోలార్ పంపు పనులు పూర్తి చేసినట్లు, ఫెన్సింగ్ ఏర్పాటు పనులు కొంత పెండింగ్ ఉనన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్‌ఆర్‌వో ద్వాలియా ఉన్నారు.

# రెండో రోజూ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే





ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ రెండో రోజూ ఇల్లెందు మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో సోమవారం పర్యటించారు. ఆదివారం ఒకటి నుంచి మూడు వార్డులో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసు కున్న ఎమ్మెల్యే సోమవారం నాలుగు నుంచి ఎనిమిదో వార్డు వరకు పర్యటించారు. పలు వార్డుల్లో ఎక్కువ మంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కావాలని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే వివరించారు. కొన్ని చిన్న గొందులకు సీసీ రోడ్లు నిర్మించాలని విన్నవించారు. డ్రైనేజీలను రోజువారీగా శుభ్ర పరచడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నాలుగు నుంచి ఎనిమిది వార్డుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించారు. పలువురు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రకటించిన నిధుల కేటాయింపుపై ఆయా వార్డుల కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, ఇతర పెద్దల సూచన మేరకే పనులు నిర్ణయిస్తారని తెలిపారు. రెండు రోజుల్లోనే 24 వార్డులు పర్యటించాలని ఎమ్మెల్యే నిర్ణయించగా, వార్డుల్లోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు వింటుంటే రెండు రోజుల్లో కేవలం ఎనిమిది వార్డులు పర్యటించ గలిగారు. మరో 12 వార్డుల్లో రేపు పర్యటించే అవకాశం ఉంది. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమిషనర్ అంకుషావలి, డీఈ రచ్చ రామకృష్ణ, ఆయా వార్డు కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# కొమరారంలో 20వ రోజుకు చేరిన నిరాహారదీక్షలు



ఇల్లెందు, ప్రభాతవార్త : కొమరారంను మండల కేంద్రంగా, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లెందు మండలం కొమరారంలో చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారానికి 20 రోజులైంది. సోమవారం కొమరారం ఉప సర్పంచి కాంపాటి ప్రసాద్, కుల పెద్దలు కాంపాటి వెంకటేశ్వర్లు, కాంపాటి జగ్గులు, కాంపాటి కృష్ణయ్య, చొప్పదండి ముత్యం, కాంపాటి సంజీవరావు, కమ్మరి గోపాల్, కాంపాటి లాజర్, కుంజ కృష్ణనడిగోటి వీరస్వామిలు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి పూనెం కుమార్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ వసంతరావు, తుడుందెబ్బ మండల కార్యదర్శి ఇరుప రామస్వామి, జిల్లా నాయకులు ఈసం నరసింహారావు, మూతి వీరభద్రం, కొమరారం పోస్ట్ మాస్టర్ అనుగోజు సుభాష్, పోలారం పోస్టు మాస్టర్ పొట్ల క్రాంతి కుమార్, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి గుర్రం పుష్పరాజు, కొమరారానికి చెందిన వ్యాపారి పొద్దుటూరు కృష్ణలు ప్రారంభించారు. కొమరారాన్ని మండలంగా ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి అన్ని వసతులు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం వసంతరావు విమర్శించారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు తుడుందెబ్బ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు.

## కౌన్సిలర్ల వ్యవహారంతో కుంటు పడుతున్న అభివృద్ధి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీలో ఏర్పడ్డ వర్గ విభేదాలతో పాలనాపరమైన వ్యవస్థ కుంటుపడుతుందని ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, ఫిర్యాదును తిరస్కరించి వారు అడిగిన అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్ ఏ విషయం తేల్చకుండా పంపించడం జరిగిందన్నారు. ఛైర్మన్ తీరు బాగోలేదని వార్డు కౌన్సిలర్లు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నా ఆయన పట్టించుకోక పోగా, వార్డుల్లో వారికి తెలియకుండానే వచ్చి శంకుస్థాపనలు చేయడమంటే ఒంటెద్దు పోకడేనని అన్నారు. తక్షణమే జిల్లా మంత్రి, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించి అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతమాని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ ఉపాధ్యక్షుడు ఐజాక్, ఎస్టీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, మైనార్టీ నాయకులు మసూద్, బీసీ సెల్ నాయకులు శంకర్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులు శుభ్రత పాటించాలి

**-ప్రాథమిక వైద్యాధికారి సుధీర్‌నాయక్**



మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజు శుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సుధీర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్ర పరిధిలో ఉన్న రెడ్యాల బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు సుభద్ర, ఉపాధ్యాయులు దారావత్ మోహన్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

***-5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం:***

జిల్లాలోని కొత్తగూడ గిరిజన సంక్షేమశాఖ వసతిగృహాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశం కోసం ధరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని జిల్లా సహాయ గిరిజన సంక్షేమ అధికారి మంకిడి ఎర్రయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వాటర్‌స్పోర్ట్స్ అకాడమిలో బాలికలకు 10సీట్లు, బాలురకు 10సీట్లు, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడలో బాలురకు 40సీట్లు ఉన్నట్లు వారు పెర్కొన్నారు. అందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన బాలబాలికలు ధరఖాస్తులను ఈ నెల 25లోగా కొత్తగూడ పాఠశాలలో చేసుకోవాలని కోరారు.




## ఇల్లెందు బస్ డిపో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సోమవారం ఇల్లెందులో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్ డిపో పనులను పరిశీలించారు. రెండు రోజులుగా ఇల్లెందు మున్సిపాలిటీలోని వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా బస్ డిపో పనులను పర్యవేక్షించారు. ఇల్లెందు ప్రాంత ప్రజల 60 ఏళ్ల చిరకాల వాంఛైన బస్‌డిపో పనులు పూర్తయ్యాయని, త్వరలోనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల రవాణా కష్టం తొలగి పోతుందని, అన్ని పల్లెలకు ఆర్టీసీ బస్సు నడిచేలా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే బస్సు డిపో పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించుకుందామని అన్నారు. రెండు రోజులుగా ఇల్లెందు మున్సిపాలిటీలోని 1 నుంచి 8 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఆర్టీసీ బస్ డిపోను కూడా పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషాతో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు తుదిరాత పరీక్ష అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పోలీసు తుది రాత పరీక్ష కొరకు అర్హత సాధించిన అభ్యర్థులకు వ్యక్తిగత మెటీరియల్‌ను సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు సోమవారం అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నియామక మండలి నిర్వహించే తుది రాత పరీక్షలలో అర్హత కలిగిన అభ్యర్థులకు స్థానిక సింగరేణి పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటి వద్ద ఉండి చదువుకొనేందుకు సింగరేణి సేవా సమితి ద్వారా ఉచితంగా వ్యక్తిగత స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, కష్టపడి చదివితే మీ లక్ష్యాన్ని చేరుకుంటారని, ఏకాగ్రతతో శ్రమిస్తే, రాత పరీక్షల్లో తప్పక విజయం సాధించవచ్చన్నారు. పోలీసు రాత పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించిందని, ఇటి అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ తల్లిదండ్రులకు, దేశానికి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టోటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, ఇతర అధికారులు, సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుడు సుధాకర్ పాల్గొన్నారు.

# ' హలో...శుభోదయం 'తో ప్రజల మధ్యకు జారె



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*
ఖమ్మం మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్‌యస్ పార్టీ నుండి దేరంగా ఉంటున్న నేపథ్యంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఆత్మీయసమ్మేళనాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అదేవిదంగా ఆయా నియోజకవర్గాలనుండి పొంగులేటి వర్గీయులకు వచ్చే ఎన్నికలలో స్థానం కల్పించి,గెలుపే ల్యోంగా పోరాడతమనే సంకేతాలను కూడా ప్రజలలోకి బలంగా తీసుకువెళుతున్న క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గానికి జారే ఆదినారాయణ పేరుని ఖరారు చేసి దమ్మపేట ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించిన నాటి నుండి జారే తన యువ కార్యకర్తలతో కలిసి 'హలో.శుభోదయం' కార్యక్రమంతో ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో తనదైన శైలిలో యువకులతో కలిసి తెల్లవారుఝామునే గ్రామంలో మార్నింగ్ వాక్ ద్వారా పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ రాజకీయంగా తనదైన శైలిలో దగ్గరవుతున్నారు. ప్రజలనుండి కూడా అదే తీరులో స్పందన రావడంతో మరింత ఉత్సాహంగా ముందుకుసాగుతున్నారు. స్థానిక సమస్యలను గుర్తించడం, అవసరమైన వారితో ఎక్కువగా చర్చలు జరపడం, యువకులకు పొంగులేటి ట్రస్ట్ ద్వారా వాలీబాల్ కిట్‌లను అందిస్తూ మరింతగా చేరువవుతున్నారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుండే కసరత్తు చేస్తున్నారని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలో మంత్రి హరీశ్ చేతుల మీదుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు




*సత్తుపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*
సత్తుపల్లి నియోకవర్గంలోని జర్నలిస్టులకు త్వరలో రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఇళ్ల స్థలాలు, పట్టాలు పంపిణీ చేయన్నుట్లు ఎమ్మెల్యే సండ్ర హామీ ఇచ్చారు. సత్తుపల్లి పట్టణంలో సోమవారం పీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) డివిజన్ మహా సభ ఆ సంఘం జిల్లా కోశాధికారి తోట కిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ముందుగా పెనుబల్లి పర్యటకు వస్తున్న సందర్భంగా మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని మిగిలిన సత్తుపల్లితో పాటు కల్లూరు, తల్లాడ, వేంసూరు మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా మండలాల్లో ప నిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ బహి రంగ సభలో సీఎం కేసీఆర్ కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారని, ఈ నేపథ్యంలో ఇప్పటికే ఖమ్మంనగరంలో జర్నలి స్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం 5 ఎకరాల ఎన్ఎస్పీ స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అ ధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి సిర్రా రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపిపిలు పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డా హైమావతి శంకర్‌రావు, దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పిటిసిలు చెక్కిలాల మోహన్‌రావు, దిలిశాలప్రమీల, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, టియుడబ్ల్యూజే జి. రాజేష్‌రెడ్డి, ఆర్. రమేష్,అజయ్ కుమార్, రామారావు, అరుణ్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రతి పథకాన్ని గ్రామాలకు అందిస్తున్న ప్రభుత్వం

**-నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దుతాం -రూ. 1 కోటి విలువైన పథకాల శంకుస్థాపనలో ఎమ్మెల్యే సండ్ర**





*సత్తుపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*
ప్రతి మారు మూల గ్రామాలలో నివశిస్తున్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పథకాలు తీసుకెళ్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని నాడు తెలంగాణ రాక ముందు నేడు తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు బేరి చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సింగరేణి సేఫ్ నిధులైన రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు మరియు ఎస్సీలకు రూ. 25 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ మరియు సింగరేణి సౌజన్యంతో ఎస్సీలకు మరియు బీసీలకు ఒకొక్కటి రూ. 9లక్షలతో నిర్మించిన ఆర్‌వో ప్లాంట్‌లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రేజర్ల గ్రామంలో హరిజనులది పెద్ద కాలనీ అ యినప్పటికీ ప్రస్తుతం మాదిగల కోసం కమ్యూనిటీ హాలు ఒకటి శంకుస్థాపన చేశామని, త్వరలో మాలలకు కూడా రూ. 25 లక్షలతో మరో కమ్యూనిటీ హాలు త్వరలో నిర్మిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్ల నిర్మాణాలకు గాను పంచాయతీ రాజ్ నుంచి రూ. 18 కోట్లతో నిర్మాణాలు చేపట్టనున్నామని, అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా డిఎంఎఫ్‌టి నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇట్టి నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మోడల్ నియోజకవర్గంగా ఏర్పాటు చేయనున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్ర పవేశ పెడుతుందని, ఇట్టి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు అమలు చేయనటువంటి పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని, కొంత మంద ప్రతిపక్షాల వారు కళ్లు ఉండి కూడా చూడలేక విమర్శలు చేస్తున్నారని, తెలంగాణ రాక ముందు, తెలంగాణ వచ్చిన తరువాత గ్రామాలలో జరుగుతున్న అ భివృద్ధిని మీరే స్వయంగా పరిశరీలన చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. అనంతరం గ్రామంలో సింగరేణి సౌజన్యంతో రూ. 1 కోటి రూపాయల తో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే సండ్ర పరిశీలించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సివిల్ ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే సండ్ర కోరారు.అనంతరం ఇటీవల గ్రామంలో 8 మంది మృతి చెందడం జరిగింది. ఈ మేరకు గ్రామానికి చెందిన గొర్ల వెంకట రెడ్డి ఆర్థిక సాయం అందించగా ఒకొక్కరికి రూ. 5 వేలు చొప్పున అట్టి నగదును ఎమ్మెల్యే సండ్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, సింగరేణి ఏజిఎ సివిల్ సూర్యనారాయణ, ఎస్ఇ సివిల్ మదీనా పాషా, సర్పంచ్ జక్కుల ప్రభాకర్, ఎండిఓ సీహెచ్ సుభాషిణి, ఎస్ఐ బి. రాము, ఎంపిటీసి ఈసంపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు భీమిరెడ్డి గోపాలరెడ్డి, చితంల సురేందర్‌రెడ్డి, బేతిరెడ్డి ఎర్రబాబు, బేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కంభంపాటి రాంబాబు, కె. దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నందివాహనంపై పరమశివుని ఊరేగింపు



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రెండురోజులపాటు ప్రత్యేకపూజలందుకున్న పరమశివుని ప్రతిరూపాన్ని నందివాహనంపై పట్టణ పురవీదులలో సోమవారం ఊరేగింపుగా ప్రదర్శన చేశారు. లోకకళ్యాణార్థం శాంతి పూజలందుకోవాలనే ఆలోచనతో పట్టణంలోని ప్రతి వీదిలో శివపార్వతులను కోలాటా,మేళతాళములతో ఊరేగించారు. శివరాత్రి రోజున స్వామి వారి కళ్యాణం, అనంతరం తదుపరి రోజున భక్తులకు మహాఅన్నదానం కార్యక్రమం ఆలయకమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## యథేశ్చగా దొడ్డిదారిలో రేషన్‌బియ్యం

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*
అక్రమాలకు అలవాటు పడ్డచేయి - ఊరకనే ఉంటుందా... దానిపని అది చేస్తునే ఉంటుంది. ఏముందిలే.. దొరికితే సెటిల్‌మెంట్‌లు చేయడానికి పెద్దలు ఉండనే ఉన్నారుగా... ప్రాణాలైతే తీయరుగా... అంటూ నిర్భయంగా యదేశ్చగా రేషన్‌బియ్యాన్ని అక్రమార్కులు అమ్మేస్తున్నారు. వాస్తవానికి ప్రతినెల 15 లేదా,16వతేదీ దాటితే రేషన్‌కార్డు దారునికి కూడా బియ్యం లేవంటారు. అటువంటిది. సోమవారం ఓ ప్రైవేట్ రేషన్‌షాపు నుండి దాదాపుగా క్వింటా బియ్యం ఓ వ్యక్తి తన ద్విచక్రవాహనంపై పెట్టుకొని దర్జాగా సాయం సంధ్యా వేళలో వెళుతున్న దృశ్యాన్ని గ్రామస్థులు కొందరు చూసి సమాచారం అందించారు.అప్పటికే ఆవ్యక్తి కనుచూపు కంటే దూరంగా వెళ్ళడంతో స్థానికులు పట్టుకోలేకపోయారు. గతంలో కూడా లారీలలో భారీగా రేషన్‌బియ్యం తరలిస్థుండగా కొందరు స్థానికులు అడ్డగించగా వేలకు వేలు జరిమానాలు చెల్లించి వదిలించుకున్నారు. మళ్ళీ చేయకూడదు అనుకున్నారే గానీ... చేస్తే ఉన్నారుగా పెద్దలు అనే ధీమా .. బినామీల పేరుతో అక్రమంగా రేషన్ షాపులు నడిపేవారిని తొలగించి నిరుద్యోగ యువతకు ఎందుకు ఇవ్వకూడదని స్థానికులు కొందరు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడుగా సన్నబియ్యం రేషన్ షాపులకు వచ్చినప్పుడు గుట్టుచప్పుడు కాకుండా కొందరు ముఠా తో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారనే అరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీనికి సంబందించి జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని స్థానిక రేషన్‌కార్డు దారులు కోరుతున్నారు.

## నేడు కొబ్బరి రైతులకు అవగాహన సదస్సు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో నేడు అనగా మంగళవారం కొబ్బరి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని కొబ్బరి రైతు ఉత్పత్తి దారుల సంఘ అధ్యక్షులు ఆలపాటి రామ్‌మోహన్‌రావు, కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్యలు తెలిపారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో స్థానిక కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రంలో ఉదయం 10గంటలకు ఈ అవగాహన సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కొబ్బరి బోర్డు అధికారులు, హార్టికల్చర్ అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొంటారని కావున ఈ సమావేశానికి వచ్చేటప్పుడు రైతులు భూమిపాస్‌బుక్, ఆధార్, బా ్యంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని వివరించారు.

### అర్థశ్త్రాస విభాగంలో ఈదునూరి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*
కేయూ అర్థశాస్త్ర విభాగంలో ఎమైరింగ్ ట్రెండ్స్ ఇన్ కన్‌సంప్షన్ ప్యాటర్న్స్-ఎ స్టడీ ఇన్ రూరల్ ఏరియాస్ అనే పరిశోధక గ్రంథానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు ఈ గ్రంథాన్ని ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్, రిటైర్డు ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లును ప్రొఫెసర్స్ సురేష్‌లాల్, విజయబాబు, విజయ, మోహన్‌రెడ్డి, సాదురాజేష్, విద్యాసాగర్, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

# అధ్వాన్నంగా మారిన రహదారి మార్గం

-హెవీ వాహనాల లోడుతో దెబ్బతిన్న బిటి రోడ్డు-కలెక్టరేట్‌కు 20 రోజులు మట్టితోలకాలు-లో లెవల్ బ్రిడ్జితో ప్రజల ఇక్కట్లు

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20

కారేపల్లి-మాదారం వెళ్లే ప్రధాన రహదారి మార్గం 8 కిమీ నేడు అధ్వాన్నంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతి నిత్యం ఈ రహదారి మార్గం ద్వారా మానుకోట,ఇల్లందు వెళ్లేందుకు భారీగా వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అదేవిధంగా మాదారం, ఖమ్మం మధ్య బస్ సర్వీసులు నడుస్తూ ఉంటాయి. ఇటీవల ఖమ్మం నూతన కలెక్టరేట్‌కు 20 రోజుల పాటు టిప్పర్లతో దోలమైట మైన్ నుండి ఎర్రమరం తోలకాలు కొనసాగించారు. దీంతో రహదారి మార్గంలో పలు చోట్ల బిటి కంకర లేచిపోవడంతో పాటు లోతైన గుంతలు ఏర్పడి ప్రయాణీకులకు, వాహనదారులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అసలే రహదారి మార్గం అంతంత మాత్రంగా ఉన్న తరుణంలో భారీ వాహనాలు తిరగడం నేడు ప్రయాణానికి అనువుగా లేకుండాపోయింది. ఈ మార్గంలో పేరుపల్లి సమీపంలో మూలమలుపు వద్ద రహదారి అడుగుభాగం



కొట్టుకుని పోయి ప్రమాదకరంగా మారింది. ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్తితి నెలకొంది. ఇకపోతే పేరుపల్లి గుంపెళ్లగూడెం గ్రామాల మధ్య బుగ్గవాగుపై లోలెవల్ బ్రిడ్జి ఉండటం వర్షాకాలంలో రహదారిపైనే వాగు ప్రవహించటం జరుగుతుంటుంది. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోతాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిధులకు అధికారులకు విజ్ఞాపనలు అందిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం. కాగా కారేపల్లి సమీపంలో రైల్వే గేటు వాహనాలకు ప్రధాన అవరోధంగా మారింది. ఇటీవల కాలంలో డోర్నకల్-కొత్తగూడెం రైల్వే మార్గాల్లో సరుకు రవాణా గూడ్సు రైళ్ల తిరుగుతుండటం ఎప్పుడూ గేటు వేయడం నిత్యం జరుగుతూనే ఉంటుంది. దీంతో గంటల కొద్దీ వాహనాల రాకపోకలు నిలిచిపోతూ ఉంటాయి. ఈ సమస్యల గురించి మంగళవారం మండలంలో పర్యటించనున్న



ఎంపి నామా నాగేశ్వరరావు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరిస్తారని స్థానిక గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు. రహదారి మార్గానికి మరమ్మత్తులతోపాటు బుగ్గవాగుపై హైలెవల్ బ్రిడ్జి రైల్వే గేటు వద్ద పై ఓవర్ మంజూరిచేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరిస్తారని ఈ ప్రాంత ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# వైరా మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం దిశగా అడుగులు

## అభివృద్ధి మంత్రం దిశగా కౌన్సిలర్లకు ప్రలోభాలు

వైరా, ఫిబ్రవరి20,(ప్రభాతవార్త):

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్లతో నియోజకవర్గ ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పొంగులేటి శిబిరంలో చేరిన చైర్మన్ సూతకాని జైపాల్‌పై చర్యలు తీసుకునేలా కౌన్సిలర్లతో అవిశ్వాస తీర్మానానికి పలు సూచనలు చేశారు. 20 వార్డులు ఉన్న మున్సిపాలిటీలో రెండు వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా, ఇద్దరు స్వతంత్రులు, మిగతా 16 మంది అధికార పార్టీ వారే గెలుచుకొని టిఆర్ఎస్ పార్టీకి మున్సిపాలిటీని అందించారు. ఇటీవల జిల్లాలో జరిగిన రాజకీయ సమీకరణలో చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైపు మొగ్గు చూపారు. అయితే అతనితో పాటు మెజారిటీ కౌన్సిలర్లు తనతో వస్తారని ఊహించిన జైపాల్‌కు చుక్కెదురైంది. ఇటీవల పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి రెండు రోజులు ముందు మున్సిపాలిటీలోని 7,8,20 వార్డు సభ్యులు, వార్డు కౌన్సిలర్లు చైర్మన్‌తో జత కలిసి పొంగులేటి శిబిరంలో చేరారు. అధికార



పార్టీలో గెలిచి పార్టీకి ధిక్కరించి పొంగులేటి వైపు చేరిన చైర్మన్‌పై పార్టీ అధిష్టానం గుర్రుగా ఉండి సస్పెండ్ చేయడంతో కౌన్సిలర్లు అటూ ఇటూ ప్రలోభాలకు లొంగిపోతారని ఇంతవరకు వేచిచూశారు. ఇదే విషయాన్ని పసిగట్టిన అధికార పార్టీ నేడు అత్యవసరంగా సమావేశమై కొందరు గురిచేసే ప్రలోభాలకు లోనుకావద్దని, తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా మున్సిపాలిటీకి అనేక నిధులు మంజూరు చేస్తుందని, దీంతో కౌన్సిలర్లకు ఆర్థికంగా, పార్టీపరంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని జిల్లా అధ్యక్షులు మధుసూదన్ వివరించారు. దీంతో మెత్తబడిన కౌన్సిలర్లు చైర్మన్ జైపాల్‌పై అవిశ్వాసం పెట్టేందుకు అధిష్టానం సూచనతో జిల్లా కలెక్టర్‌కు నోటీస్ ఇచ్చేందుకు పయనమయ్యారు. ఏది ఏమైనా పార్టీపై అధిష్టానానికి పట్టు ఎలా ఉంటుందోనని రాబోయే కాలంలో వేచిచూడాల్సిందే. అయితే ఇప్పటికి కొంతమంది కౌన్సిలర్లు డబుల్ గేమ్ డ్రామాలాడుతూ పురపాలక అభివృద్ధిని గాలికి వదిలేసి తమ స్వప్రయోజనం కోసం ఇటు పొంగులేటితోను, ఇటు పార్టీ హైకమాండ్‌తోను బేరసారాలు ఆడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ క్రమశిక్షణతో కారు గుర్తుపై పోటీ చేసిన జైపాల్, ఆ శిబిరంలో ఉన్న కౌన్సిలర్లు నైతికతతో రాజీనామా చేసి వారి నిజాయితీ నిరూపించుకోవాలని అధికార పార్టీ నీడన గెలిచిన వీరు రాజీనామా చేయకుండా డ్రామాలు ఆడటం వెనుక ప్రజలు అర్థం చేసుకొని భవిష్యత్తులో అధికారానికి వారిని అధికారానికి దూరంగా ఉంచాలని శ్రేణులను అభ్యర్ధించారు.

# నిత్య ఉచిత అల్పాహారానికి మంచి స్పందన : మాదినేని

వైరా, ఫిబ్రవరి20,(ప్రభాతవార్త):

వైరాలో నిత్య ఉచిత అల్పాహారానికి దాతల నుంచి స్పందన లభిస్తుందని లయన్ జిల్లా మహిళా కోఆర్డినేటర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ తెలిపారు. 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మణికుమారిల మనువడు రిషికృష్ణ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీ 5వ వార్డులో కోదండ రామాలయం దగ్గర చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతుల పెళ్లిరోజున కట్టా శేఖర్‌బాబు పుట్టినరోజు సందర్భంగా 300 మందికి 27వ రోజు నిత్య ఉచిత అల్పాహార కేంద్రాన్ని మాదినేని సునీత ప్రసాద్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం కన్వీనర్ నంబూరి మధు,




12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీతప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల నందు అల్పాహారం అందించామని, గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం చేపడతామని తెలిపారు. నంబూరి మధు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 430000 మందికి ఉచిత అల్పాహారం అందించామని తెలిపారు. నిరంతరంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ పుండ్రు శ్యామ్‌బాబు, వనమా విశ్వేశ్వరరావు, మణికుమారి, నంబూరి విజయరాణి, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, పెనుగొండ ఉపేంద్రరావు, నూకల శ్రీనివాసరావు, కాటేపల్లి రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, రాయల నారాయణరావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎట్టకేలకు రైతు వేదికలకు మోక్షం

-నేడు ఎంపితో ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20

సింగరేణి మండలంలో నిర్మాణాలు పూర్తిచేసుకున్న రైతువేదికలు ఎట్టకేలకు మంగళవారం ప్రారంభోత్సవానికి నోచుకోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలల క్రితం సింగరేణి మండల పరిధిలోని 5 ప్రాంతాల్లో రూ. 22 లక్షల వ్యయంతో రైతు వేదికల నిర్మాణాలు పూర్తిచేసారు. పలు మార్లు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేసినా సంబంధిత మంత్రులు, ఎంపి అందుబాటులో లేకపోవడంతో వాయిదా పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు పర్యటన ఖరారు కావడంతో మంగళవారం రైతువేదికలు ప్రారంభించనున్నారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి, అప్పాయిగూడెం, రొట్టమాకురేవు, రైతువేదికలను ఎంపి ప్రారంభించనున్నారు.

## నేడు రైతువేదికలు ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20

ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు , జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూధన్‌రావులచే సింగరేణి మండలంలో 3 రైతువేదికలను ప్రారంభించనున్నట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ తెలిపారు. మండల పరిధిలోని రొట్టమాకురేవు రైతువేదికలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమాశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తగు సమాచారం అందించే క్రమంలో రైతువేదికల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు ఉసిరికాయలపల్లి రైతువేదిక ఉదయం 9 గంటలకు ఎంపిచే ప్రారంభించి, అప్పాయిగూడెం, రొట్టమాకురేవు రైతువేదిక ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేసిన అనంతరం రొట్టమాకు రేవు రైతువేదిక వద్ద బహిరంగ సభ ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు హాజరు కావాలాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, ముత్యాల సత్యనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాసరావు, బాగం నాగేశ్వరరావు, అడపా పుల్లారావు, తన్నీరు శేఖర , గుగ్గరం నరసయ్య, ఈసం భద్రం, దుగ్గిని సత్యనారాయణ, ఆంగోతు మత్రు, మంగ్యానాయక్, ఎర్రబెల్లి రఘు, మర్సకట్ల రోశయ్య, బానోతు కోటి పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో చిలుసాని రాజుకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



సిర్పూర్ కాగజ్‌నగర్‌లో అర్థశాస్త్ర ఆచార్యుడుగా పనిచేస్తున్న చిలుసాని రాజుకు అర్థశాస్త్రంలో చేనేత రంగంపై ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై పరిశోధనకు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్‌ను ప్రకటించారు. పర్యవేక్షకులుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు,

## నర్సరీలకు టేకు వేర్లు పంపిణి

*కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని 19 నర్సరీలకు 19,000 టేకు వేర్లను ఉపాధి హామీ అధికారి హేమమాలిని ఆయా గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పంపిణీ చేశారు. తమిళనాడు రాష్ట్రం నుంచి వాహనం ద్వారా కల్లూరుకి సోమవారం అందాయి. వాటిని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆయా గ్రామపంచాయితీలకు సంబంధించిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మురళి, సురేష్‌లతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. వేర్లను 2022, 23 జూన్, జులైలో నిర్వహించే హరితహారానికి గాను గ్రామంలోని ప్రజలకు అందజేస్తారు. వీటి విలువ రూ. 19 వేల వరకు ఉంటుందని ఆమె తెలిపారు.






## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

*సత్తుపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

మండల పరిధిలో తంబూరు గ్రామంలో ఇటీవల కొందరు అనారోగ్యాలకు గురై చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వయంగా వారి స్వగృహాలకు వెళ్లి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సాధు భిక్షమయ్య, కారుమంచి రాంబాబు అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోల్కోవాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామానికి చెందిన నన్నాల నర్సింహారావు మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పరామర్శించి నర్సింహారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, మండల బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ మోదుగు నీలిమ, కొప్పుల అప్పారావు, ఉప సర్పంచ్ మోరంపూడి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ కృష్ణమూర్తి, పినిబోయిన వెంకటేశ్వరరావు, మాదిరాజు శర్మ, మార్నేని శ్రీనివాసరావు, దేవులపల్లి ప్రసాద్, దేవరపల్లి సత్యనారాయణ, ఉండవల్లి శ్రీను, తాళ్లూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదాలు, పరామర్శలు



*పెనుబల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలం, మండాలపాడు గ్రామానికి చెందిన కర్రి రామారావు-పద్మావతి దంపతుల కుమార్తె అఖిల సీతారామ ప్రసాద్‌ల వివాహం ఇటీవల జరగ్గా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, గ్రామ నాయకులు తదితరులున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ...

మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన విద్యార్థి రైలు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

# ఘనంగా ఆర్‌సిఎం సిల్వర్ జూబ్లి వేడుకలు

*తల్లాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

తల్లాడ ఆర్‌సిఎం చర్చి సిల్వర్ జూబ్లి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. గత వారం రోజుల నుంచి లూర్దుమాత చర్చి ఆవరణలో ప్లాటినం సిల్వర్ జూబ్లి మహోత్సవం సందర్భంగా తిరునాళ్ళతో పాటు క్రీడా పోటీలు కూడా నిర్వహించి బహుమతులు అందజేశారు. ముగింపు సందర్భంగా సంస్థ ఓసిడి తుమ్మల బాల ఆధ్వర్యంలో చర్చిలో ప్రార్థనల అనంతరం ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, సంఘ పెద్దలు మూకర ప్రసాద్, మూకర థోమాస్, లూర్దు, ఫ్రాన్సిస్, సర్పంచ్‌లు జొన్నలగడ్డ కిరణ్, ఉమా ఉదయ్, నాయకులు వీరమోహన్‌రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, వెంకట్‌లాల్, పెరిక నాగేశ్వరరావు, భద్రరాజు, రఘు, జీవిఆర్, గుండ్ల వెంకటేశ్వర్లు, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నీలాద్రీశ్వర ఆలయ హుండీ లెక్కింపు

*పెనుబల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నీలాద్రీశ్వర దేవాలయ హుండీ ఆదాయం రూ. 10,85,773/-లతో పాటు నీలాద్రి మహాశివరాత్రి పురస్కరించుకుని దేవాలయంలోని ఇతర ఆదాయం రూ. 14,80,000/-లు మొత్తం కలిపి రూ. 25,65,773/-లు వచ్చినట్లు ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నీలాద్రి ఉత్సవాలను విజయవంతం చేసిన అధికారులు, డైరెక్టర్లకు, పత్రికా మిత్రులకు, భక్తులకు ఈ సందర్భంగా ఆయన పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

**ఆర్టీసికి నీలాద్రి ఆదాయం రూ. 6.26 లక్షలు...**

సత్తుపల్లి ఆర్టీసికి నీలాద్రి ఆదాం రూ. 6,28,240/-లు వచ్చినట్లు డీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 18న మహాశివరాత్రిని పురస్కరించుకుని డిపో నుంచి 22 ప్రత్యేక బస్సులను ఉదయం నుంచి రాత్రి వరకు పెనుబల్లి మండలం నీలాద్రీశ్వర ఆలయానికి నడిపినట్లు తెలిపారు. మొత్తం 282 ట్రిప్పులు నడపగా 14,496 మంది ప్రయాణీకులు సేవలను వినియోగించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మంత్రి పువ్వాడ

*తల్లాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో పనిచేసిన డి.రామకోటంరాజు, రాధా రాణి దంపతుల కుమార్తెను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆశీర్వదించారు. సోమవారం ఆయన ఇంటికి వెళ్ళి కుమార్తె సుష్మితను ఆశీర్వదించారు.



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*సత్తుపల్లి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దుద్దుపూడిగ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహాయ సహకారాలతో మండలానికి రూ. 20 కోట్లు మేర ఈజీఎస్ డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయించారని అన్నారు. పలు గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కెరగడ్డ రాజ్యలక్ష్మీ, పీఆర్‌జేఇ వాసు,మోరంపూడి ముత్తయ్య, శ్రీధర్‌బాబు, మోహన్‌రావు, పుల్లారావు, వీరయ్య, రాంబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## మెకానిక్ దుకాణం దగ్ధం

*కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధమైంది. పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన మరసకట్ల కిషోర్ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పవర్ స్ప్రేయర్‌లు, వెల్డింగ్ మిషన్ పంచర్లు మిషన్, మోటార్ సైకిల్ మరమ్మత్తులతో దుకాణం నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం అర్ధరాత్రి ఒకేసారిగా మంటలు రావడంతో పూర్తిగా దగ్ధమైంది. దానిలో ఉన్న తైవాన్ పవర్ స్ప్రేర్ల వెల్డింగ్ మిషన్ మరియు కట్టర్, మోటార్ సైకిళ్ళు రెండు, ట్రాక్టర్ సామాను, లారీ టైర్లు, ట్యూబ్‌లు స్థానికులు వచ్చే లోగా దగ్ధమైనాయి. తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆదేశాలతో రెవెన్యూ శాఖ ఆర్ఐ స్టాలిన్ ఘటనా స్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు. రూ.4.70 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. స్థానిక సర్పంచ్ వేము రత్నమ్మ, గ్రామ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు వేము గంగరాజు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మర్సకట్ల బాలరాజు, ప్రముఖులు, గ్రామస్థులు దుకాణ యజమాని మర్సకట్ల కిషోర్‌ను పరామర్శించి ఓదార్చారు.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం

*సత్తుపల్లి, ఫిబ్రవరి 20 ,ప్రభాతవార్త:*

మండలంలోని కిష్టారం గ్రామంలోగల అంబేద్కర్ నగర్‌లో సోమవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సింగరేణి సేవా సంస్థ అధ్యక్షురాలు జక్కం వాణి రమేష్ ప్రారంభించారు ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరుచుకోవాలని కోరారు. భవిష్యత్‌లో ఈ సంస్థ ద్వారా బ్యూటిషియన్, కంప్యూటర్ కోర్సులు తదిర మరిన్ని ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వీటి ద్వారా లబ్ది పొందాలని వాణి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలుతో వాణి రమేష్‌తో పాటు చాముండేశ్వరి (కిష్టారం పివో) నర్సింహారావు , నాగిని వెంకటేశ్వరరావు (మేనేజర్ కిష్టారం), సునిత రాజు, సర్పంచ్ రేణుకా ఈశ్వర్, పిట్ సెక్రటరీ కోమలి మురళీ కృష్ణ, ప్రహర్షిత సందీప్, (వెల్ఫేర్ ఆఫీసర్) దుర్గ ( లేడీస్ క్లబ్ సెక్రటరీ), జీఎం ఆఫీస్ పీవఫో, గోళ్ల సుధాకర్, కో ఆర్డినేటర్ సాగర్, మరియు మహిళలు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ముదిగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

మండలంలోని స్దానిక ముదిగొండలో ఇటీవల అనారోగ్య భారిన పడిన అద్దంకి నాగయ్య, బుడిగ రజినిలకు మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనేని రమేష్‌బాబు చేతుల మీదుగా అద్దంకి నాగయ్యకు రూ. 21వేలు, బుడిగ రజినికి రూ. 28,500లు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు మందారపు శ్రీనివాస్, ఉపేందర్, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గంధసిరి గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం



ముదిగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

మండలంలోని గంధసిరి గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, సర్పంచ్ రాజుల సీతమ్మల చేతుల మీదుగా ప్రారంబించారు. గ్రామంలో ప్రజలందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ రాఘవరెడ్డి గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సూర్యనారాయణ, కార్యదర్శి నరేస్, వైద్య సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డి సోదరుల నియామకంతో కామేపల్లి కాంగ్రెస్ శ్రేణుల్లో వెల్లివిరిసిన ఆనందం

కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం పాత లిం గాల గ్రామానికి చెం దిన మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల మండలంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామస్తుల్లో సోమవారం ఆనందం వెల్లి విరిసింది. ఏఐసీసీ మెంబర్‌గా దామోదర్‌రెడ్డి నియమితులైన ప్రకటన జారీ కాగానే ఆనందోత్స వంతో శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసి సందడి చేశారు. అదే విధంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి వర్దన్నపేట నియోజకవర్గానికి ఇన్‌చార్జీగా నియమితులు కావడం పట్ల కూడా మండల, గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. శుభాభినందనలు వెల్లివిరిసాయి. ఏది ఏమైనా రామ్‌రెడ్డి సోదరులకు ఇటు ఏఐసీసీ, అటు టిపీసీసీ సముచిత స్దానంతో పాటు పార్టీలో అరుదైన గౌరవం కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంను కైవసం చేసుకోవడం తధ్యమన్నారు. రామ్‌రెడ్డి సోదరులను తాము వెన్నంటి ఉంటామని వారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ విజయ సాధనకు సైనికుల పనిచేస్తామని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జడ్‌పిటిసి బానోత్‌వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్ నాయక్, బిసిసెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, యువజన కాంగ్రెస్ నేతలు దేవెండ్ల రామకృష్ణ, మాలోత్ బావుసింగ్, ఆలోత్ శివ, మోహన్, మాలోత్ ప్రేమ్‌కుమార్, వినోద్, బి. రాజేష్, గండు సాగర్, నల్లమోతు వెంకటనర్స య్య, అజ్మీరా శివ స్పష్టం చేశారు.




## 189 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించండి



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని 189 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని మహమ్మదాపురం పరిధిలోని మాదిరిపురం బోడతండా గ్రామాల ప్రజలు సోమవారం కలెక్టర్ విపి గౌతమ్‌కు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్దానిక రెవిన్యూ అదికారులకు చర్యలు తీసుకోవాలని సూచన చేసినట్లు సమాచారం. మహమ్మదాపురం శివారు బోడతండకు చెందిన బోడ రవి మాట్లాడుతూ.... 189 సర్వే నెంబరులో రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిలో పక్క జిల్లాలకు చెందిన వ్యాపారస్తులు భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టి అమ్మిన స్దలాన్ని పదుల సంఖ్యలో వేరే వాళ్ళకు అమ్ముతూ రూ. లక్షలు దండుకుంటున్నారు. ఒక పట్టా భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఎన్నో అనుమతులు ఉంటాయి... కానీ ప్రభ/త్వ భూమిని కేక్ ముక్కల్లాగా స్వాదీనం చేసుకొని అమ్మేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోడ రవి పట్ల ప్రభాకర్, దామల్ల వీరయ్య, జినక కమల్మ, ఏతాకుల మధు, రజినక ఉప్పలి, జినక మధు, బోడ భీమా పాల్గొన్నారు.

## విద్యార్దులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

విద్యార్దులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకుని ఉన్నత స్దాయికి ఎదగాలని ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. విద్యార్దులు బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆయన చెప్పారు. సోమవారం ముజ్జుగూడెం గ్రామం లోని యుపిఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం విద్యార్దులకు మధ్యాహ్నం భోజనం కొరకు అవసరమైన ప్లేట్‌లను ఆగ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య విద్యార్దులకు పంపిణీ చేసారు. గుత్తికొండ మోహనకృష్ణ జ్ఞాపకార్దం వారి మేనమామ పుసులూరి కోటేశ్వరరావు విద్యార్దులకు మధ్యాహ్నం భోజనంకు గాను ప్లేట్‌లను ఆయా పాఠశాలకు అందచేసారు. విద్యార్దులకు మధ్యాహన్నం భోజనం కూడా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం యుపిఎస్ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ నూకల రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు బొడ్డు రవీందర్, బొడ్డు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

సాంగీక సంక్షేమ హాస్టల్స్, పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థినీ విదాద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నెల నెల అందించి, కనీస సౌకర్యాలు కల్పించాలని హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై వెంటనే న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చట్ట రిత్యీ చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులకు హాస్టళ్లను పర్యవేక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం ప్రజావాని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాదాసి సురేష్, నరేష్, రాజు, ప్రసంగి, కుమార్ ఉన్నారు.

## భవన నిర్మాణానికి స్థలం నిధులు కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు

- రాష్ట్ర అధ్యక్షుడిగా చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:




ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం హైదరాబాద్ రామాంతపూర్‌లోని త్రిషూల్ కన్వేన్షన్ హాల్లో నిర్వహించగా ఈ సమావేశానికి వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ, ట్రస్ట్‌కు సంబంధించినటువంటి విషయాలపై చర్చించారు. విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు, తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా దిగంబరరావు క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మారుజోడు రాంబాబు, రైతు సంఘం చైర్మన్ మోర్తాల చందర్‌రావు, ఉద్యమ కమిటీ చైర్మన్‌గా సోమిడీ అంజన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలో వివిధ కమిటీల అధ్యక్షులు పూర్తి స్థాయిలో కమిటీలను నియమించడం జరుగుతుందని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రతినిధ్యం కల్పించి, కమిటీలను భలోపేతం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీలు కుల గౌరవం పెరిగే విధంగా, కుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, సుమారు 40 కోట్ల విలువైన ఎకరం స్థలం, ఒక కోటి రూపాయలను భవన నిర్మాణం కోసం కేటాయించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. 23 జిల్లాల నుండి విచ్చేసిన ప్రతినిధులచే ఏర్పడిన నూతన కమిటీకి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, 23 జిల్లాల నుండి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కుల పెద్దలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బండాను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హైదరాబాద్ శాసనమండలి కౌన్సిల్‌హాల్‌లో శాసన మండలి డిప్యూటి చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన డా. బండా ప్రకాష్‌ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్, ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌కి ఈ పదవి ఇచ్చినందున ముఖ్యమంత్రి కేసిఆర్‌కి బీసీ సంక్షేమ సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్యయాదవ్, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- వచ్చేనెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు
- మొదటి సంవత్సరంలో 10,363 మంది, రెండవ సంవత్సరంలో 9504 మంది
- 35 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
- 520 మంది ఇన్విజిలేటర్లు, 35 మంది చీఫ్ సూపరింటెండెంట్లు
- సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో సమన్వయం సమావేశం నిర్వహించారు. వచ్చేనెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని, మొదటి సంవత్సరంలో 10,363 మంది, ద్వితీయ సంవత్సరంలో 9504 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 35 కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రైవేట్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన 12 కేంద్రాలకు అధనంగా 12 మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు చెప్పారు. 16 పోలీస్ కేంద్రాల్లో పరీక్షా పత్రాలను భద్రపర్చనున్నట్లు చెప్పారు. 35 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 35 మంది శాఖాపరమైన అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ ను నియమిస్తున్నట్లు చెప్పారు. 520 మంది ఇన్విజిలేటర్లకు విధులు కేటాయించినట్లు చెప్పారు. పరీక్షాకేంద్రాల సమీపంలో 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని అన్నారు . పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై చెక్‌లిస్టు తయారు చేయాలని, అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. సీహెచ్‌సీ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య సేవలకు వార్డులను సిద్ధం చేయాలని, పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్యకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సురక్షిత చల్లటి తాగునీటిని సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమేరాలు ఏర్పాటుపై నివేదిక అందజేయాలని చెప్పారు. విద్యార్థులు విధులు నిర్వహించే సిబ్బంది ఎవరికీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈసమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డీపీవో రమాకాంత్, డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, ఏఆర్ డీఎస్పీ విజయ్, డిపో మేనేజర్ బీవీ రావు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి పాల్గొన్నారు.



## జ్యోతిభాపూలే బీసీ పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెండ్...!

### ఆర్డీవో నివేదికతో స్పందించిన కలెక్టర్

### వసతి గృహాన్ని సందర్శన

### విద్యార్థులతో మాట్లాడిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జీ

మధిర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

మధిరలోని మహాత్మ జ్యోతిభాపూలే బాలికల బీసీ గురుకుల పాఠశాల వసతిగృహ ప్రిన్సిపాల్ షేక్ నసీమాను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. శనివారం విద్యార్థులను ప్రిన్సిపల్ విచక్షణారహితంగా కొట్టిన సంఘటనపై ఆదివారం వసతి గృహానికి వచ్చిన విచారణ చేపట్టిన రీజనల్ కో ఆర్డినేటర్ జ్యోతి విచారణ నివేదికను జేసి మధుసూదన్‌రావుకు సోమవారం అందజేశారు. ఆయన కలెక్టర్‌కు విన్నవించడంతో ఈ మేరకు చర్యలకు ఆదేశించినట్లు తెలిసింది. పాఠశాలలో వసతి గృహానికి సంబంధించి విద్యార్థులు వెల్లడించిన అంశాలపై క్షేత్రస్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా సోమవారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జీ అబ్దుల్ జావేద్ గురుకుల పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఆయన కళాశాల పాఠశాలలో వసతి గృహంలో వెలుగుచూసిన అంశ్యాలపై విచారించారు. విద్యార్థులు తీవ్రంగా గాయపడేలా కొట్టిన సంఘటనపై సుమోటోగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

- ప్రిన్సిపాల్‌గా నిరోషా నియామకం....

విద్యార్థులను కొట్టిన సంఘటనపై విచారణ అనంతరం ప్రస్తుత ప్రిన్సిపల్ నజీమా భేగంను సస్పెండ్ చేసిన అధికారులు ఆమె స్థానంలో కొత్తగా గుండ నిరోషాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తి ప్రదర్శించాలి

### -సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

### -మణుగూరు ఏరియాలో సింగరేణి స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్ ప్రారంభించిన జీఎం దుర్గం రాంచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20ః



ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తి ప్రదర్శించాలని, క్రమ శిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలని, క్రీడలు ఆరోగ్యో పరిపుష్టికి దోహదపడతాయని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోటీ తత్వం ప్రతిభకు పదును పెడుతుందన్నారు. విద్యార్థులు విద్య, శాస్త్ర సాంకేతిక, క్రీడా రంగాల్లో విజయవంతంగా అగ్ర స్థానానికి చేరుకోవాలంటే నిరంతరం సాధనతోపాటు పోటీ తత్వం ఉండాలన్నారు. సింగరేణి విద్యార్థులు సంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ అథ్లెటిక్స్ మీట్‌లో ఎనిమిది ఏరియాల నుండి 220 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. తొలుత ఆయన ఒలంపిక్ టార్చ్‌తో పోటీలు ప్రారంభించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, ఏరియా అధికారులు శ్రీనివాసరావు, వెంకటరమణ, డాక్టర్ శేషగిరి, జె.శ్రీనివాసరావు, సింగు శ్రీనివాస్, అవినాష్, వి.రామేశ్వర్‌రావు, మదార్ సాహెబ్, సురేష్, ప్రవీన్, స్వరూపారాణి, సుందర్‌రాజు, జాన్‌వెస్లీ, అశోక్, రమేష్, టీబీజీకేఎస్ నాయకులు డి.వీరభద్రయ్య, కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మధిర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

### విద్యారంగంతో ఉపాధి అవకాశాల కల్పనకు మధిర కేంద్రం కావాలి

### విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క

మధిర, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః



చరిత్రలో జగరాత్మకతను కలిగి ఉన్న మధిర ప్రాంతాన్ని చరిత్రకు తగిన విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషి చేయనున్నట్లు మధిర శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో పర్యటించారు. మధిర పట్టణంలో రూ. 21కోట్లతో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనానికి ప్రత్యామ్నాయంగా నూతనంగా కోర్టు భవనాలను నిర్మించేందుకు గాను ప్రభుత్వం అనుమతులతో నిధులు మంజూరు చేయడంకు కృషి చేయడం పట్ల మధిర బార్ అసోసియేషన్ ఆయనను ఘనంగా సన్మానించింది. అక్కడి నుండి ఆయన సీనియర్ న్యాయవాదులతో కలిసి శిథిలావస్థకు చేరిన కోర్టు వద్దకు వచ్చి ఆర్ అండ్ బి వాఖాధికారులతో సమావేశమయ్యారు. అధికారులు నిర్మాణాలకు సంబంధించి రూపొందించిన నివేదిక ప్లాన్‌ను ఆర్ అండ్ బి డీఈ, ఎఈ రాజేష్‌లు ఆయనకు అందజేశారు. అనంతరం ఆయన స్థానిక ఐకెపి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఐకెపి సిబ్బంది ప్రస్తుతం కొనసాగుతున్న భవనంలోనే ఐకేపీ కార్యాలయాన్ని శాశ్వతంగా కొనసాగించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... మధిరకు స్వాతంత్య పోరాటంలో గొప్ప చారిత్రాత్మక నేపథ్యం ఉన్నదన్నారు. కేశవరావు నేతృత్వంలో ఈ ప్రాంతంలో ఉద్యమాలు జరిగాయని, నాటి మహానుభావుల స్పూర్తితో ఈ ప్రాంతంలో అభివృద్ధికి తాను ప్రణాళికలతో అడుగులు వేశానని తెలిపారు. మధిర శాసన సభ్యుడిగా ఏ చిన్న తప్పు చేయకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెలుతున్నట్లు ఆయన తెలిపారు. మధిర ప్రాంత చరిత్రకు తగిన విధంగా ఈ ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి తద్వారా వ్యవసాయ అనుబంధ పారిశ్రామికీకరణ దిశగా ఉపాదజ అవకాశాలను సృష్టించే విధంగా అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభ/త్వం దృష్టికి ఇప్పటికే ఈ ప్రాంతంలో జెన్టీయు ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని అగ్రికల్చరల్ బీఎస్సీ కళాశాలను రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. మధిర మడుపల్లిని అనుసంధానం చేస్తూ వైరా నదిపై కాజువ నిర్మాణానికి గతంలోనే తాను ప్రతిపాదనలు చేయడం జరిగిందని, దీనికోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే వ్యవసాయాధారితంగా ఉన్న మధిర ప్రాంతంలో పాడి పరిశ్రమ ద్వారా మహిళా సాధికారిత స్వావలంబన కోసం గతంలో ఇందిరమ్మ డైరీని ఏర్పాటు చేసేందుకు సంకల్పించడం జరిగిందని, ఆ దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. మధిర పట్టణంలో ప్రస్తుతం సింగిల్ రోడ్డుగా ఉన్న ఆత్కూరు గ్రామం నుండి మధిర బస్టాండ్ వరకు గల రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. మధిర ప్రాంతంలో అవసరమైన పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించి నియోజకవర్గం పరిధిలో చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు చేసి తద్వారా ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు గల అవకాశాలపై ప్రణాళికలతో ముందుకు వెలుతున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమయణ, గుప్తా రంగా హన్మంతరావు, కోనధని కుమార్, తూమాటి నవీన్‌రెడ్డి, సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మదార్ సాహెబ్ అద్దంకి రవికుమార్, షేక్ జహంగీర్, కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, నిడమనూరి వంశీకృష్ణ, బొమ్మకంటి హరిబాబు, కాశీ విశ్వేశ్వరరావు, పత్తిపాటి సంగయ్య, చిలువేరు బుచ్చి రామయ్య, షేక్ బాజీ, బిట్రా ఉద్దండయ్య, షేక్ ఫయాజ్, బనవత్ వెంకటరమణ నాయక్, ఆదిమూలం శ్రీనివాసరావు, సంపనాల రామకృష్ణ, కోటా డేవిడ్, మోదుగు బాబు, నూరు మొహమ్మద్, పుట్ట పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.